వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 05 జనవరి 2023

## సకాలంలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్



కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త:

జగనన్న లేవుట్లలో పక్కాగృహాలు మంజూరైన లబ్దిదారులు వాటిని సకాలంలో నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీషా అన్నారు. బుధవారం కురబలకోట మండలంలోని ముదివేడు క్రాస్ వద్ద జగనన్న లేవుట్లలో గృహ నిర్మాణాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్దిదారు లతో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉగాది లోపు నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్దిదారులకు మండల శ్రీశక్తి గ్రూపులలో ఉన్నవారికి అదనంగా రూ.25వేలు రుణాలు మంజూరు చేయించాలని మండల ఏపిఎంను ఆదేశించారు. ఈ లేవుట్లలో 160గృహాలు సత్వరమే పూర్తి అయ్యేలా అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంపిపి దస్తగిరిసాబ్, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ఏపిఎం నీరజ, ముదివేడు క్రాస్ సర్పంచ్ శ్రీనివాసులోచన, విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు.

## మూడునెలల్లో టిట్కో ఇండ్లు పూర్తి చేయాలి : కలెక్టర్

మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త:



టిట్కో ఇండ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

టిట్కో ఇండ్లు వచ్చే మార్చి నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. బుధవారం పట్టణ సమీపంలోని తిరుపతి రోడ్డు, వెంకప్పకోట నందు నిర్మిస్తున్న టిట్కో గృహాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంత పేదల సొంతంటికలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టిట్కో ఇండ్లను అందజేయడం జరుగుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న టిట్కో ఇండ్ల పనులన్నీ మూడునెలలోగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్లు పనులు, డ్రైనేజి, విద్యుత్, నీటిసౌకర్యం లాంటి మౌళిక వసతులు యుద్ధప్రాతిపదికన కల్పించాలన్నారు. ఎన్ని ఇండ్లు పూర్తి అయ్యాయి. ఇంకా ఎన్ని పూర్తి కావాలి వంటి వివరాలను టిట్కో ఈఈని అడిగి తెలుసుకొన్నారు. మార్చిలోగా పూర్తి చేసి టిట్కో ఇండ్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, టిట్కో డిప్యూటి ఈఈ బలరామయ్య, ఏఈ షాహీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### వైద్య అధికారుల సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు





కడప, జనవరి 4 ప్రభాతవార్త :

వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయ్ రామరాజు వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సభాభవన్ లో ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజుతో కలిసి జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో విధులు నిర్వహించే వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వైద్యాధికారులనుద్దేశించి మాట్లాడుతూ.. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విధిగా వారికి కేటాయించిన ఆరోగ్య కేంద్రాల్లో ఎఫ్.ఆర్.ఎస్. అటెండెన్స్ వేయాలన్నారు. వారి డ్యూటీ సమయానికి 15 నిమిషాలు ముందే ఆరోగ్యకేంద్రానికి చేరుకుని.. హాజరు వేసి.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు సరిగా హాజరవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు అందే వైద్య సేవలు, వైద్యాధికారుల పనితీరు, ఆరోగ్య కేంద్రాల్లో ఓపి ల నమోదు సంఖ్యను పెంచేలా చూడాలన్నారు. గ్రామాల్లో కమ్యూనల్ డిసీజెస్ కంట్రోల్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను ప్రోత్సహించడం, సుఖ ప్రసవాలు చేయడం, ప్రణాళికా ప్రకారం ఇమ్యునైజేషన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం, మాతృ, శిశు మరణాల సంఖ్యను తగ్గించడం, 104 వాహనాల షెడ్యూలు, తల్లీ బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలు, ఆరోగ్యశ్రీ పథకం అమలు, ఆయుష్మాన్ భారత్ అమలు తదితర ప్రక్రియలను చేపట్టడంలో.. పనితీరు ఆధారంగా ఆయా ఆరోగ్య కేంద్రాలకు జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ర్యాంకులను కేటాయించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌ను జిల్లాలోని అన్ని మండలాల్లో సక్రమంగా అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయి పనితీరుపై.. ప్రతివారం రెండు పీహెచ్ సిలను, సిహెచ్ సీలను ర్యాండంగా తనికీ.చేయడం జరుగుతుందన్నారు. ఏఎన్ఎం, ఆశ, సిహెచ్ఓ లతో ప్రతివారం సమావేశం ఏర్పాటు చేసుకొని ఆరోగ్య కేంద్రాల పరిధిలో చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు చేయాలని చెప్పారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాల సీజనల్ డ్రగ్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. సిహెచ్ ఓలు ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి కేంద్రాలకు వచ్చిన గర్భవతుల వివరాలను సేకరించి, నిర్దేశించిన సమయంలో పరీక్షలు చేసి తగు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే.. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చిన రోగులతో ఆప్యాయంగా పలకరించి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ చంద్రహాజ రెడ్డిలు, పీహెచ్సీలు, యూపీహెచ్ సీలు, సీహెచ్సీలు తదితర ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

### రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు

# ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు త్వరగా చేయండి

### -రాజంపేట, రాయచోటి అటవీ ప్రాంతం మార్గమధ్యంలో కల్వర్టు బ్రిడ్జి వెడల్పు పనులను ప్రారంభించండి

### -సంబందిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి 04 ప్రభాతవార్త



రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యామ్నాయ భూమి కేటాయింపు త్వరగా చేయాలని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఫారెస్ట్ శాఖతోపాటు ఇతర శాఖలతో రిజర్వ్ ఫారెస్ట్‌లో రోడ్లు వెడల్పు, బిఎస్ఎన్ఎల్ టవర్స్ ఏర్పాటు ఇతర అభివృద్ధి పనుల కోసం ఫారెస్ట్ ల్యాండ్‌కు బదులుగా ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్టమెంట్‌కు కేటాయింపు పై సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు మండలంలోని శెట్టికుంట ఎస్టీలకు రిజర్వ్ ఫారెస్ట్ పరిదిలో ఉన్న అటవీ భూమి వ్యవసాయ సాగు భూమిలో భాగంగా ఫారెస్ట్ భూమిని స్వాధీనంలో భాగంగా చిట్వేలి మండలంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమి 99 ఎకరాలు ఫారెస్ట్ డిపార్టమెంట్‌కు కేటాయించాలని సూచించారు. సుండుపల్లి రాజంపేట అటవీ మార్గంలో ప్రస్తుతం ఉన్న ఆర్అండ్‌బి రోడ్డుకు అదనంగా వెడల్పు కోసం సేకరిస్తున్న అటవీ భూమి బదులు 39 ఎకరాలు ప్రభుత్వ భూమిని చిట్వేల్ మండలంలో ఫారెస్ట్ డిపార్టమెంట్‌కు అప్పచెప్పాలని అధికారులకు ఆదేశించారు. చింతలకోనలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు గుర్తించిన ప్రదేశంలో ఫారెస్ట్ ల్యాండ్ ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులను సూచించారు. రాజంపేటలో నగర వనం ఏర్పాటుకు 35 హెక్టార్లు డిపిఆర్ సిద్ధం చేసి గవర్నమెంట్ సబ్మిట్ చేయడం జరిగిందని, ఆ పనులను వెంటనే మొదలుపెట్టాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. రాయచోటి మదనపల్లిలో నగరవనం ఏర్పాటులో భాగంగా డిపిఆర్ సబ్మిట్ చేసి పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. రాజంపేట రాయచోటి అటవీ ప్రాంతం మార్గమధ్యలో అతి తక్కువ వెడల్పుతో ఉన్న కల్వర్టు దగ్గర వెడ ల్పు చేసేందుకు కొలతలు వేసి 60 అడుగులు వరకు బ్రిడ్జి ఏర్పాటు చేసేలా చూడ దంతో పాటు ఫారెస్ట్ ల్యాండ్ బదులు ప్రభుత్వ భూమిని ఫారెస్ట్ డిపార్టమెంట్‌కు అప్పజెప్పాలన్నారు. ఇంకా అభివృద్ధి పనులకు సంబందించి అటవీ పరిధిలో ఏమై నా సమస్యలు ఉంటే పరిష్కరించాలని సూచించారు. ఈ సమీక్షలో డిఆర్‌వో సత్య నారాయణ, రాజంపేట, రాయచోటి ఆర్డీవోలు కోదండరామిరెడ్డి, రంగస్వామి, డివి జనల్ ఫారెస్ట్ అధికారి నాగమహేశ్వరి, రాయచోటి, మదనపల్లి మున్సిపల్ కమీష నర్‌లు రాంబాబు, ప్రమీల, డిపివో ధనలక్ష్మీ, భూసేకరణ విభాగపు సూపరిడెంట్ నాగభూషణ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి, ఆర్అండ్‌బి, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు పర్యటన అడ్డుకోవడం హేయమైన చర్య

### టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి



కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త:

చంద్రబాబునాయుడు పర్యటన అడ్డుకోవడం హేయమైన చర్య అని ప్రస్తుతం దుర్మార్గ పాలన సాగుతోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు షేక్ జిలానీ బాషా అన్నారు. బుధవారం కడప నగరంలోని మట్టిపెద్దపులి వీధి మోచంపేట 31వ డివిజన్లలో ఆయన ఆధ్వ ర్యంలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా నాయకులు ప్రజల అభిప్రా యాలను సేకరించారు. కార్యక్రమంలో తెదేపా మైనార్టీ నాయకులు జమీల్ మొబైల్ అధినేత బర్కతుల్లా, పార్లమెంటు తెదపా మాజజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇట్టా ఈశ్వరయ్య, తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయ కుమార్, నగర తెలుగు మహిళా అధ్యక్షురాలు సునీత, ప్రణ వతి, రాష్ట్ర నాయ కులు సానపురెడ్డి రవి శంకర్‌రెడ్డి, సుబ్బరాయుడు, ఎంపీ సురేష్, జియావుద్దీన్, నబీకోట శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, బుర్రి రెడ్డయ్య యాదవ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఓబులేసు, వార్డు ఇన్‌చార్జులు గాజులపల్లి రాఘవ, మురికినాటి రామాంజ నేయులు సుధాకర్ ాదవ్, ఖాజాపీర్, గౌస్‌పీర్, అబ్దుల్ సాదిక్, ముని గోవర్ధన్ పాల్గొన్నారు.

## అవ్వా, తాతలకు అండగా వైసీపీ ప్రభుత్వం

### - ఎమ్మెల్సీ డి.సి.గోవింద రెడ్డి



నూతన పింఛన్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి.

బద్వేలు అర్బన్, జనవరి 04 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నూతన సంవత్సరం పురస్కరించుకొని అవ్వా, తాతలకు కానుకగా 2500 రూపాయలు ఉన్న పింఛన్‌ను 2750 రూపాయలకు పెంచడం వలన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైఎస్సార్ పింఛన్ కానుక వారోత్సవాలను బుధవారం బద్వేలు ఎంపీడీవో రామకృష్ణయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి హాజరై బద్వేలు మండల పరిధిలో నూతనంగా మంజూరైన 104 పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నూతన సంవత్సరం శుభాకాంక్షలతో పాటు వైఎస్సార్ పింఛన్ కానుక, ఇకపై ప్రతి నెలా 2750 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని, 2023 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమంలో ఎక్కడా ఎటువంటి లోటు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బోడపాడు రామసుబ్బారెడ్డి, జడ్పీటీసి వంకెల పోలిరెడ్డి, ఉప మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, చిన్న సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు తిప్పనపల్లె గోపాల్‌రెడ్డి, అనంతరాజుపురం సర్పంచ్, వనంపుల సర్పంచ్ ఓబులేసు, వీరబల్లె, రాజుపాళెం, పుట్టాయపల్లె పంచాయతీల సర్పంచ్‌లతో పాటు గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సీనియర్ అసిస్టెంట్ డి.నరసయ్య, జూనియర్ అసిస్టెంట్ శారదమ్మ, టైపిస్ట్ కిరణ్ మరియు పింఛన్‌దారులు పాల్గొన్నారు.

## చట్టాన్ని అందురూ గౌరవించాల్సిందే

### -ప్రజా విశ్వాసం లేని చంద్రబాబు నైతిక బాధ్యతగా రాజకీయాల నుంచి వైదొలగాలి

### -ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి అర్బన్.జనవరి 04 ప్రభాతవార్త



చట్టాలను అందరూ గౌరవించాల్సిందే ప్రజా విశ్వాసం లేని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నైతిక బాధ్యతగా రాజకీయాల నుంచి తప్పుకోవాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి తన పబ్లిసిటి కోసం 40 మంది హత్యకు కారకుడయిన చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రశాంతత కొరకు విధులు నిర్వహిస్తున్న పోలీస్‌లపై చంద్రబాబు నాయుడు దాడులు చేయించడం పై శ్రీకాంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు చట్టాలను తీసుకొస్తాయన్నారు. ఆ చట్టాలను గౌరవించే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో రాష్ట్రంలోని అని న్న రాజకీయ పార్టీలకు వర్తిస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రోడ్లపై మీటింగ్‌లు పెట్టవద్దని జీవో ఇస్తే ఆ జీవోలను అగౌరవపరిచేలా మాట్లాడటం చంద్రబాబుకు తగదన్నారు. ఇలా ఏదో ఒక అంశంపై అలజడి సృష్టించే ప్రయత్నానికి చంద్రబాబు నాయుడు కుట్రలు చేస్తుంటారని విమర్శించారు. బాబు చేస్తున్న దుశ్చర్యలకు ఎల్లోమీడియా కూడా తోడయిందన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని శ్రీకాంత్ రెడ్డి హెచ్చరించారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి.జనవరి 04 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నిషేదం. నిబందనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు చెప్పారు. మద్యం సేవించడం వల్ల నేరాలు జరుగుతున్నాయని నేరాలు జరిగే 262 ప్రదేశాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ గుర్తించిన ప్రాంతాలలో ఆయాపోలీస్ అధికారులు తహశీల్దార్‌లు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది అట్టి ప్రదేశాలలో గల పొదలను చెట్లను తొలగించే పనులను చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ గస్తీ ఈ ప్రాంతాలలో పెంచడమైనదని విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అట్టి ప్రదేశాలను ఆకస్మికంగా పోలీస్‌లు దాడులు చేయాలని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. నిబందనలు అతిక్రమించి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన ఎడల చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఇందుకొరకు జిల్లాలో మద్యం సేవించే ప్రాంతాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫ్లెక్సీల నందు బహిరంగ ప్రదేశాలలో మద్యపాన నిషేదం అతిక్రమించినచో చట్ట ప్రకారం చర్యలు తీసుకొనబడును అన్న స్లోగన్‌లతో జిల్లాలో పలుచోట్ల పోలీస్ శాఖ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు.

# నిరుద్యోగులకు పంగనామాలు పెట్టిన వైసిపి ప్రభుత్వం

### -మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి.జనవరి 04 ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుద్యోగులకు వైసిపి ప్రభుత్వం పంగనామాలు పెట్టిందని రాయచోటి నియోజకవర్గం టీడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ద్వజమెత్తారు. రాయచోటి పట్టణం నాలుగో వార్డులో బుదవారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనకొండలు అవినీతి రాజధాని లేని రాష్ట్రం రైతులకు రసాయన ఎరువులు, గిట్టుబాటు ధరలు లేని రాష్ట్రం ఆడబిడ్డలకు భద్రత ఏది రాయచోటి పట్టణంలో అస్తవ్యస్తమైన రోడ్లు డ్రైనేజీలు ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని జగన్ మరియు వైసిపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతోందన్నారు. నిరుద్యోగ యువకులకు ఆశల పల్లకి పెట్టి వాళ్లని నట్టేట ముంచేశారని యువతకు యువతరానికి అన్యాయం చేస్తున్నారని డిఎస్సీ ప్రతి ఏటా విడుదల చేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ఇలాంటి ప్రభుత్వాన్ని నా జన్మలో చూడలేదని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలకు ఈ ప్రభుత్వం చేసే దౌర్జన్యాలు అక్రమాలు ఇసుక, మద్యంపై చేసే దోపిడీలను ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు. రైతులకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వచ్చే సబ్సీడీ రుణాలు ఇతర పథకాలను వైసిపి ప్రభుత్వం నిలిపేసిందన్నారు. రైతుల మోటర్‌లకు మీటర్‌లు ఇవ్వడం కర్మ అన్నారు.

## పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగన్ ప్రభుత్వం కృషి

### ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

కడప, జనవరి 4 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పేద బడుగుబాలహీన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి గడపకు సంతృప్తి స్థాయి లో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా అన్నారు. బుధవారం సాయంత్రం నగరంలోని 43 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ పి. శ్రీలేఖ, ఇంచార్జ్ పి. రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో రవీంద్ర నగర్ సచివాలయం- 5 పరిధిలోని రవీంద్రనగర్ లోని కిరణ్ బార్ ఎదురు వీధి, నాసీన్ కూల్ డ్రింక్స్ వీధి వద్ద గల పలు వీధులలోని పలు ప్రాంతాలలో పర్యటన. 74 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాకు పూలమాలలతో సత్కరించి, బాణసంచాతో స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా నాసీన్ కూల్ డ్రింక్స్ వీధి వద్ద నుండి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్ పి. శ్రీలేఖ, ఇంచార్జ్ పి. రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో... ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 43 వ డివిజన్ కార్పొరేటర్ పి. శ్రీలేఖ, ఇంచార్జ్ పి. రెడ్డి ప్రసాద్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, ఎస్. ముంతాజ్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మ షఫీ, చల్లా రాజశేఖర్, జమాల్ వల్లి, నిరంజన్ రెడ్డి, వైకాపా నాయకులు అప్జల్ ఖాన్, అల్లాబక్ష్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, పసుపులేటి రాజేశ్వరి, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం బెంగళూరు విమానాశ్రయంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.

## రాయచోటి అభివృద్ధికి చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

### కలెక్టర్ గిరీషా పిఎస్

వార్త IVవ పేజీలో

# సంక్షేమాల వైపు ప్రజల చూపు

### ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 4 ప్రభాతవార్త



కృష్ణానగర్‌లో గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల, పంజం, ధ్వజారెడ్డి, సాయిలు

రాష్ట్రం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల వైపు రాష్ట్ర ప్రజల చూపు ఉందని రైల్వేకోడూరు శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం పట్టణంలోని 3వ వార్డు నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ వార్డు ప్రజలు ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్నారు. అతిరథ మహారథులకు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరిచి వేరే కార్యక్రమాలు లేకుండా నిజాయితి ప్రభుత్వంవైపు ప్రజల చూపును ఆకర్షించేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రూపకల్పన చేశారని ఆయన అన్నారు. అన్నమయ్య జిల్లా రైతు సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ దేశ చరిత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఒక ప్రత్యేకత చరిత్ర అని, ఈ విషయాన్ని దేశం నలుమూలల చర్చించుకొంటున్నారని అన్నారు. ఉత్తుత్తి ప్రతిపక్షాల కుట్రలు పని చేయవని ఆయన అన్నారు. సంక్షేమాల రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దిశ, నిర్ధేశం ఒకేవిధంగా ప్రతి కుటుంబానికి ఏదోక రూపంలో ఆదాయాన్ని సమకూర్చేవిధంగా ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రజల ముందుకు ప్రజాప్రతినిధులను పంపి వాటిపై సత్వర పరిష్కార కార్యక్రమాన్ని గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అందులో భాగంగా ముఖ్యమంత్రి ఇంకా ప్రజలకు ఏమి చేయాలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు శివయ్య, రమేష్‌తో పాటు వైసిపికి చెందిన నాయకులు నాయిని హరి క్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్ర శేఖర్, బిసి మానటరింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, విఆర్‌కంద్రిక సొసైటి ఛైర్మన్ సుదర్శన్‌రాజు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ రుద్దిరాల శివకుమార్, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా, రవూఫ్, మైనార్టీ నాయకులు కోడూరు మస్తాన్, మహిళా నాయకురాళ్లు పుష్పలత, నాగమణి పాల్గొన్నారు.

## చీకటి జీఓ రద్దు చేయాలి : సురేంద్రయాదవ్

కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త:



ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే చీకటి జిఓలను వెంటనే ఉప సహ రించుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంటు బిసిసెల్ అధ్యక్షలు సురేంద్ర యాదవ్ డిమాండ్‌చేశారు. బుధవారం స్థానికటిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు నిర్వహించి ర్యాలీలు, సభలు నియంత్రణకు జారీ చేసిన జిఓ నెంబర్ 1ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. పౌరహక్కులు అణిచివేయడానికి నాటి బ్రిటీష్‌యాక్టు 30 1861 ప్రజాప్రతినిధుల చట్టం ఇప్పుడు జగనన్న ప్రభుత్వం జారీ చేయడం వెనుక దురుద్దేశంతో కూడినదని ఆయన తెలిపారు. ప్రతిపక్ష టిడిపి చంద్రబాబునాయుడు, లోకేష్, జనసేన నేత పవన్‌కళ్యాణ్‌ల సభలు, ర్యాలీలు కట్టడి చేసేందుకు ఈ జీఓను జారీ చేసినట్లు ఆరోపించారు. ఇలాంటి జిఓ వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రజాహక్కు లను హరించడమేనని అన్నారు.

## ఐటిఐని ఇండస్ట్రీని సందర్శించిన మిట్స్ విద్యార్థులు

కురబలకోట, జనవరి 4 ప్రభాతవార్త :



బెంగుళూరులోని ఐటిఐ ఇండస్ట్రీని మిట్స్ కళాశాలకు చెందిన బిటెక్ మూడవ ఏడాది విద్యార్థులు సందర్శించారని కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఐటిఐ లిమిటెడ్‌లోని టెలి కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలోని అంశాలను విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకొన్నారని ఆయన తెలిపారు. ఇండియలోని ఎంఎస్‌టి కేంద్రాలు బెంగు ళూరు, భువనేశ్వరి, చెన్నై, హైదరాబాద్, లక్నో, న్యూఢిల్లిలో విస్తరించి ఉన్నా యని వారు తెలియజేశారు. స్టాండ్ అలోన్ సిగ్నలి ట్రాన్స్‌పార్మర్, వైఫైవ్ యాక్సి స్, రేడియామోడెం, ఎస్ఎంపిఎస్ వంటి ఉత్పాదిక ఉత్పత్తులు విభిన్ని ఉత్పత్తుల గురించి అక్కడ పరిశ్రమ సిబ్బందిని విద్యార్థులు తెలుసుకున్నారన్నారు.

## సిపిరోడ్లు, కాలువ నిర్మాణానికి భూమి పూజ

ప్రొద్దుటూరు జనవరి 4, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధి, లోని 35 వ వార్డులో గాంధీ రోడ్ లోని పోసిన కాంపౌండ్ లో 20 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు అవసం మైన మౌలిక వసతుల ఏర్పాటు నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి 20 లక్షల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే అన్నారు . ఆసుపత్రులు వాణిజ్య విభాగం ఉండటం చే నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అత్యవసరమని అభిప్రా యపడ్డారు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు వైసిపి మహిళా నేత పిట్టా భద్రమ్మ ప్రముఖ వైద్యులు డాక్టర్ శివరాం మున్సిపల్ ఇంజనీర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మండల ఎస్ఎస్‌పి ఇన్‌చార్జ్‌గా కొండప్ప

రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త:



రామసముద్రం మండలంలోని మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌పి) మండల ఇన్‌చార్జ్‌గా కొండప్పను నియ మిస్తూ జిల్లా కోఆర్డినేటర్ నరేంద్రబాబు నియామకపు పత్రం అంజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీ పాతూరు హరిజనవాడకు చెందిన ఉపాధ్యాయులు కొండప్పను ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్‌గా నియమిం చడం జరిగిందన్నారు.

## చంద్రబాబును కలసిన ఆర్‌జె.వెంకటేష్

నిమ్మనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త:



రాష్ట్ర టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు కుప్పం పర్యటన సందర్భంగా బెంగుళూరు ఎయిర్‌పోర్టులో రాజంపేట టిడిపి అధికార ప్రతినిధి, మదనపల్లె సీనియర్ టిడిపి నాయకులు నిమ్మనపల్లె వాసి ఆర్‌జె.వెంకటేష్ చంద్రబాబుకు స్వాగతం పలికి ఆయన సాదరంగా స్వాగతం పలికారు.

## ఆక్రమిత స్థలాలను గుర్తించండి : కలెక్టర్

రామసముద్రం, జనవరి 4 ప్రభాతవార్త:



ఆక్రమిత స్థలాలను గుర్తించాలంటూ కలెక్టర్ మండల తహశీల్దార్‌ను ఆదేశిం చారు. అన్నమయ్యజిల్లా కలెక్టర్ పిఎస్. గిరీషా ఇచ్చిన ఆదేశాల మేరకు మండలం లోని చెంబకూరు పంచాయతీ కేంద్రలోని సచివాలయ ఆవరణంలో ప్రదేశాన్ని డ్రోన్ కెమరాలతో చిత్రీకరించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాను సారం ఈ సచివాలయ ప్రదేశాలలో ఆక్రమిత స్థలాలను, పరదేశాలపై చిత్రీకరించిన చిత్రాలపై స్పష్టత ఎంతవరకు ఉందని నివేధికలను కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు. చెంబకూరులోని 31వ నెంబర్‌గల రేషన్‌షాపును తనిఖీ చేశారు. కార్యక్రమంలో రెవెన్యూఅధికారులు, సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మార్కెట్ యార్డులో సౌకర్యాలు కల్పిస్తాం

కడప కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త:



కడప మార్కెట్ యార్డులో మధ్య దళారులు లేకుండా రైతులు స్వేచ్ఛగా గిట్టుబాటు ధరకు పంటలను అమ్ముకునేం దుకు వీలుగా అన్ని సౌకర్యాలు కల్పిస్తా మని మార్కెట్ యార్డు డైరెక్టర్‌లు బంగా రు నాగయ్య, పల్లెకొండు సంపత్‌లు పేర్కొ న్నారు. బుధవారం కడప మార్కెట్ యార్డును సందర్శించారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ గంగాదేవి ఆదేశాల మేరకు పరిశీలించినట్లు వారు తెలిపారు. పంట ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా గోడౌన్‌లు రైతులు విశ్రాంతి కోసం విశ్రాంతి భవనం అందుబాటులో ఉన్నాయ న్నారు. మెరుగైన సౌకర్యాల కోసం కొన్ని ప్రతిపాదనలు ఉపముఖ్య మంత్రి అంజాద్‌బాషా, ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మె ల్యే రవిరెడ్డి, మేయర్ సురేష్ బాబుల సహకారంతో ముఖ్యమంత్రికి ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వం సహ కారంతో కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సెక్రటరీ బాల అంకిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## కడప నగర అభివృద్ధికి సీపీఐ పోరుబాట

కడప ఏడురోడ్లు, జనవరి 4, ప్రభాతవార్త:



నగర అభివృద్ధి పెండింగ్ పనుల పరిపూర్తికి, నిధుల కేటాయింపులు, విడుదల కోసం ఆందోళనలో చేపడుతున్నప్పుడు సీపీఐ కడప నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో సీపీఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పరిపాలన కాలంలో కడప నగర అభివృద్ధి పడకేసిందన్నారు. సాక్షాత్తు సీఎం స్వయంగా శంకుస్థాపన చేసిన శిలాఫలకాల అభివృద్ధి పనులే నిధుల కొరతతో కంటుపడడం దారుణమన్నారు.

## బస్సు వేళల్లో మార్పులు..

జమ్మలమడుగు, జనవరి 4, ప్రభాతవార్త:



జమ్మలమడుగు చుట్టుపక్కల గ్రామాల ప్రజల సౌక ర్యార్థం జమ్మల మడుగు ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ పెద్దిరాజు జమ్మలమడుగు-విజయవాడ సర్వీసు సమ యం రాత్రి 7.15 గంటల నుంచి రాత్రి 8.40 గంటలకు మార్చినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అభివృద్ధి కావాలంటే వైసీపీ పోవాలి.. టీడీపీ రావాలి

కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:



కమలాపురం అభివృద్ధి పథంలో పయనించాలంటే వైసీపీ ప్రభుత్వం పోవా లని, టీడీపీ ప్రభుత్వం రావాలని తెదేపా మండల స్థాయి నాయకులు తెలిపారు. బుధవారం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి సూచనల మేరకు కమలాపురం మున్సిపాలిటీ పరిధిలోని అప్పాయపల్లె 7వ వార్డులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నప్పటికీ నుంచి అభివృద్ధి కుంటుపడిందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసు పత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, దివాకర్‌రెడ్డి, నియో జక వర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, తెదేపా కాపు సామాజికవర్గ కార్యదర్శి దాది రామయ్య, రాఘవరెడ్డి, అన్వర్‌బాషా, ఐటీడీపీ అబ్దుల్ నబీ, మండల టీడీపీ నాయకులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

దువ్వూరు, జనవరి 4, ప్రభాతవార్త:



స్థానిక పుల్లారెడ్డిపేటలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు ఇరగం రెడ్డి తిరుపాల్‌రెడ్డి ఉపాధ్యాయులకు సంబం ధించి ఏపీటీఎఫ్ క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యాబోధన చేయా లని, వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం ఉపాధ్యా యలు వ్యవసాయసలహదారునికి క్యాలెండర్, డైరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సమీక్ష

దువ్వూరు, జనవరి 4, ప్రభాతవార్త:



ప్రభుత్వం కొత్తగా ఉపాధి హామీలో ఎన్ఎం ఎంఎస్ యాప్‌ను అందుబాటు లోకి తెచ్చిందని ఈ యాప్‌లో క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధి హామీ పనికి వచ్చిన ప్రతి కూలీకి యాప్ ద్వారా హాజరు వేయా లని ఏపీవో రామచంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యా లయంలోని సభాభవనంలో ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వ్యవసాయ పనులు ఎక్కువగా ఉన్నందున ఉపాధి కూలీకి రావడం లేదన్నారు. అందువల్ల సిబ్బంది హాజరు నమోదు చేసే సమయంలో వ్యక్తిగత పనులు కాకుండా మిగతా అన్ని పనులను జాబ్‌కార్డులో నమోదు చేయాలన్నారు. ఉద్యానవనం, హౌసింగ్ వాటిని నమోదు చేయరా దన్నారు. జాబ్ కార్డుకు ఆధార్‌కార్డు అనుసంధానం కానివాటిని గుర్తించి వాటిని అనుసంధానం చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు తప్పనిసరి

దువ్వూరు, జనవరి 4, ప్రభాతవార్త:

మండల పరిధిలో రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేసఉకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. మండలంలో రైతులు మొక్కజొన్న జొన్న, మినుము, వేరుశనగ పంటలు సాగు చేశారని సాగు చేసిన పంటలను రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి పంట నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా ఏదైనా ప్రకృతి వల్ల నష్టపోతే పంటల బీమా, ఇన్‌ఫుట్ సబ్సిడీ వస్తుందని కావునా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు.

## క్రీడలను ప్రోత్సహించడమే లక్ష్యం

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతిభ కలిగిన గ్రామీణ, పట్టణ క్రీడాకారులను ప్రోత్స హించడమే తమ ముఖ్య ఉద్దేశమని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధి కారి కె.మణికంఠ తెలిపారు. బుధవారం నెహ్రూ యువకేంద్ర సమావేశ మందిరంలో కడప బ్లాక్‌కు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ స్పోర్ట్స్ మెటీరియల్ కార్యక్రమంలో భాగంగా యూత్ క్లబ్ డెవలప్‌మెంట్ క్యాంపెయిన్ నిర్వహించారు. యువజన సంఘాలు, మహిళా మండళ్లు, స్వచ్ఛంద సంస్థలకు 25 స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువ జన వ్యవహారాల క్రీడలు శాఖ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించాలన్న సదు ద్దేశంతో ఉచితంగా స్పోర్ట్స్ కిట్లను సంఘాలకు అందివ్వడం జరుగుతుం దన్నా రు. స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలు స్పోర్ట్స్ స్కూలు స్పెషల్ ఆఫీసర్ బాషా మొహిద్దీన్, చీఫ్ కోచ్ అమృత్‌రాజ్, యువజన, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపిజిబి సేవలను సద్వినియోగం చేసుకోండి

గాలివీడు.జనవరి 04 ప్రభాతవార్త



ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సేవ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నూలివీడు, గాలివీడు బ్యాంక్ మేనేజర్‌లు బాలాజి, రమేష్‌బాబు పేర్కొన్నారు. బుధ వారం ఏపిజిబి ఆద్వర్యంలో నూలివీడు పంచాయతీ కేంద్రంలోని ఉర్దూ పాఠ శాల యందు గోపనపల్లి పంచాయతీలోని నక్కలవాండ్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యత పై ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారుపై అతి తక్కువ వడ్డీకే రుణాలను ప్రజలకు అందజేస్తున్నా రన్నారు. అవసరమైన వారికి ట్రాక్టర్‌ల, కార్లకు, హౌసింగ్ లోన్‌లకు మంజూరు చేస్తున్నామని పేర్కొన్నారు. పిఎంజెజెబివై పథకం ద్వారా 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపల వయస్సు గలవారు సహజంగా మరణిస్తే 2లక్షల రూపాయలు పిఎంఎస్ బివై పథకం ద్వారా 18 సంవత్సరాల నుంచి 70 సంవత్సరాల లోపల వయస్సు కలవారు ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు ప్రమాదభీమాను వర్తిసు ందని తెలిపారు. ఖాతాదారులందరికి ఏటిఎం కార్డు సదుపాయం కలదని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన పించన్‌లు పంపిణీ

చిన్నమండెం.జనవరి 04 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరయిన పింఛన్‌లను నేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయనున్నట్లు ఎంపిడివో దివ్య తెలిపారు. ఈ పంపిణీకి గ్రామ కార్యదర్శులు, ప్రగతి పథకాల కార్యదర్శులు నూతనంగా మంజూరయిన లబ్దిదారులను ఉదయం 11 గంటలకు కార్యాలయానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అలాగే జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చంద్ర బాబు నాయుడు సీఎం అయ్యేంత వరకు కష్టపడి పని చేయాలని తెదేపా బీసీ సెల్ అధ్యక్షులు మేకల బాబు అధ్యక్షతన పార్ల మెంటు అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ కమిటీలన్నీ పదో తేదీ లోపు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో పార్లమెంటు జనరల్ సెక్రటరీ వికాస్ హరి, టీడీపీ రాష్ట్ర బీసీ జంగం సాధికార సమితి కన్వీనర్ కొండపల్లి ఉమా కాంత్, రాష్ట్ర బీసీ బెస్త సాధికార సమితి కన్వీనర్ రాంప్రసాద్, స్టేట్ కన్వీనర్ నరసింహులు, స్టేట్ కోఆర్డినేటర్‌లు, రాష్ట్ర కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శరవేగంగా మల్లయ్యకొండ అభివృద్ధి పనులు

కడప వైద్యవిభాగం, జనవరి 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్య కొండలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నట్లు మ్లయ్యకొండ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వరలు తెలిపారు. బుధవారం వారు మల్లయ్య కొండ పంచాయతీరాజ్ అతిథి గృహం, స్వామి వారి పుష్కరిణి పను లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మహాశివరాత్రి పర్వదినానికి వచ్చే లక్ష లాది మంది భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటుకు ఆలయ కమిటీ సభ్యులతో పాటు దేవాలయశాఖ విశేషంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా మల్లయ్యకొండ అభివృద్ధిలో భాగంగా ఆలయ జీర్ణోద్ధరణతో పాటు తాగునీరు, మహిళలకు స్నాన ఘట్టాలు ఏర్పాటు పనులు ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. వారి వెంట పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్, మాజీ ఎంపీపీ ఇందిరా రామ లింగారెడ్డి, దేవాదాయశాఖ అధికారి కొండ కిట్ట, ఆలయ అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## జనసేన యువశక్తి వాల్‌పోస్టర్ విడుదల

బద్వేలు, జనవరి 04 ప్రభాతవార్త :



జనసేన ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన యువశక్తి అనే కార్యక్రమం శ్రీకాకు ళంలో నిర్వహిస్తున్న సందర్భంగా వాటికి సం బంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. బద్వేలు నియోజకవర్గ నాయ కులు బసివి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మండలంలో జనసేన యువశక్తి వాల్ పోస్టర్లను గోడలకు అతికించారు. రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో విడుదల చేసి యువశక్తిని చైతన్య పరుస్తున్నామన్నారు. ప్రభు త్వం యువత, నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాధాకరం అని, యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి ఇబ్బందులు పడుతున్నారని, ఇచ్చిన మాట కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేక పోయిందన్నారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్య క్రమంలో జనసేన నాయకులు సురేంద్ర, మనోహర్ పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య అగ్రస్థానం

బద్వేలు, జనవరి 04 ప్రభాతవార్త :




నవంబరు 10, 18 తేదీలలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షలలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచి అగ్రస్థానం సాధించారని ప్రిన్సిపాల్ జయశ్రీ అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల నుండి 261 మంది ఐఎన్‌టిఎస్ఓ పరీక్ష లో పాల్గొనగా 172 మంది విజేతలుగా ఉత్తీర్ణత సాధించి విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ ఐఎన్‌టిఎస్ఓ పరీక్షలో విద్యా ర్థులు ప్రతిభ కనబరిచారని, కష్టపడి చదవడం వలన ఉత్తమ ఫలితాలు వచ్చా యన్నారు. 172 మంది విజేతలుగా నిలిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చా రన్నారు. కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని, విద్యార్థు లలో పట్టుదల పెరగడంతో పాటు విద్యా బోధనలపై ప్రత్యేక దృష్టిపెట్టిన అధ్యా పక బృందాన్ని అభినందించారు. ఏజిఎం రమణయ్య విద్యార్థులను అభినందిం చినట్లు ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు.

## ఏవోగా పదోన్నతి పొందిన గుజ్జాల రాజకుమారి

రామాపురం.జనవరి 04 ప్రభాతవార్త



రామపురం రైతు భరోసా కేంద్రంలో ఏఈవోగా పనిచేస్తున్న గుజ్జాల రాజ కుమారికి పదోన్నతిపై రాజంపేటకు బుదవారం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిగా తాను ప్రభుత్వ ఉద్యోగంలో 2011 జులైలో వల్లూరు మండల వ్యవసాయ ఆఫీస్ కార్యాలయంలో ఏవోగా నియమతులయ్యానని అనంతరం 2022 అక్టోబర్ నెలలో రామాపురం రైతుభరోసా కేంద్రానికి బదిలీ అయినట్లు తెలిపారు. బుదవారం నుంచి వ్యవసాయ అధికారిగా ప్రభుత్వం నుంచి పదోన్నతి ఉత్తర్వులు జారీ అయినట్లు ఆమె తెలిపారు.

## జిఓ ప్రతులను దగ్ధం చేసిన సిపిఐ నేతలు

రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం ప్రతిపక్షాలను అనగదొక్కే విధంగా ఉద్దేశ్యపూర్వకంగా అమల్లోకి తెచ్చిన 1861 పోలీసుయాక్టు సవరణ చట్టం జిఓ ప్రతులను సిపిఐ నేతలు బుధవారం దగ్ధం చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద జిఓ ప్రతులను దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినా దాలు చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నేత ఎంఎస్‌రాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వానికి రాష్ట్రంలో వ్యతిరేక పవనాలు వీస్తుండడంతో దిక్కు తెలియక ఇష్టమొచ్చిన చట్టాలను తెరమీదకు తీసుకుస్తున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల సభలు, ర్యాలీలకు పోలీసులను పంపకుండా అధికారపార్టీ కార్యక్రమాలకే పరిమితం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్య దర్శి సికిందర్, నాగేశ్వరరావు, మస్తాన్, వెంకటేశ్, సురేష్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

## మన బిడ్డల భవిష్యత్తు కోసం ఉద్యమించండి

### - టీడీపీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి

తంబళ్లపల్లె, జనవరి 4,

ప్రభాతవార్త:



నేటి ప్రభుత్వ అరాచక పాలనతో రాష్ట్రం అల్లకల్లోలం అయిందని మన బిడ్డలు భవిష్య త్తు కోసం ప్రతి ఒక్కరూ తెదేపా వెంట నడవాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు గంగరాజు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని కొటాల పంచాయతీలో రాష్ట్రానికి ఇదేం కర్మ కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రజలే స్వచ్ఛందంగా ఎన్నో ప్రభుత్వాలు చూశాం కానీ ఇలాంటి దౌర్జన్యం, దమనకాండ, ప్రభుత్వాలు చూడలేదని మాకొద్దు స్వామి అని అభివృద్ధి చేస్తారో చేయరో ప్రశాంత వాతావరణం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ప్రజలు వారికి మొరపెట్టుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామచంద్ర, మాజీ ఎంపీటీసీ చలపతి నాయుడు, గట్టుమీద శంకర్‌రెడ్డి, నియోజకవర్గ యువత అధ్యక్షుడు నరసింహులు, కొట్టాలపల్లి సాబ్, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నిజాలు రాస్తే... దాడులు చేస్తారా..!!

చిట్వేలి, జనవరి 4 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని మహారాజపురం గ్రామ పంచాయతి సిద్ధారెడ్డిపల్లెలో 'ప్రభుత్వ భూములు స్వాహ' అని వార్త రాసిన పత్రికా విలేకరిపై ఆక్రమణదారులు దాడి చేశారు. బుధవారం మండల రెవెన్యూ అధికారి సిబ్బందితో కలిసి ఆక్రమిత భూముల నిజాలను పరిశీలించేందుకు సంబంధిత స్థలానికి వెళ్లారు. కాగా తన అవసరం లేనప్పటికి సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి, మండల రెవెన్యూ అధికారులు వచ్చారు మీరు రావాలి అంటూ ఫోన్ చేసి పత్రికా విలేకరిని అక్కడికి పిలిపించారు. ఆక్రమితదారులు వార్తలు ఎందుకు రాశావు అంటూ వాదులాడుకుంటూ రాళ్లతో దాడి చేయగా సంబంధిత పాత్రికేయుడు తీవ్రంగా గాయపడినట్లు తాను పేర్కొన్నాడు. గ్రామ రెవెన్యూ అధికారిపై, దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తాను అధికారులను కోరారు.

## కొత్త సంవత్సరం పింఛను కానుక పంపిణీ

నందలూరు, జనవరి 4 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని నల్ల తిమ్మాయ పల్లె గ్రామ పంచాయతిలో అవ్వా తాతలకు, వృద్ధులకు, వికలాంగు లకు కానుకగా చేపట్టిన పింఛను పెంపుద లను బుధవారం నల్లతిమ్మాయపల్లె సర్పంచ్ గీతాల శిరీషా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి సభ్యులు గడికో ఉషారాణి, ఎంపిటిసి సభ్యులు రామ చంద్ర, వైఎస్ఆర్‌సిపి నాయకులు గడికోట సుబ్బారెడ్డి, నరసారెడ్డి, సచివాలయ కన్వీనర్ గడికోట దివాకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

## ఎంఎస్‌పీకి మోసం చేసిన నాయకులకు బుద్ధి చెప్తాం

### ఎంఎస్‌పీ నాయకుడు వేటా మల్లికార్జున

తంబళ్లపల్లె, జనవరి 4,

ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణను వ్యతి రేకించే పార్టీలకు ఎంఎస్‌పీ భవిష్యత్తులో తగిన గుణపాఠం నేర్పుతామని ఎంఎస్‌పీ పార్టీ నాయకుడు వేటా మల్లికార్జున ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఎంఎస్‌పీ పదో ఆవిర్భావ కార్యక్రమాన్ని తంబళ్లపల్లె క్రాస్ రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. దళిత, గిరిజన, బీసీ, మైనార్టీ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం మందకృష్ణ మాదిగ ఎంఎస్‌పీ పార్టీ స్థాపించాడని ఆయన అడుగు జాడల్లోమా నాయకుడు నరేంద్ర మాదిగ ఆశీ స్సులతో పోరాటానికి సిద్ధమైనట్లు చెప్పారు. భవిష్యత్తులో మా పార్టీ అణగారిన వర్గాల కోసం కృషి చేస్తున్న నాయకులకు, ముఖ్యంగా మీడియా సోదరులు కోసం ఎంత వరకైనా తెగిస్తామని ఇందులో సందేహం లేదని తేల్చి చెప్పారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు భాస్కర్, జిల్లా నాయకుడు వెంక టప్ప మాదిగ, ఎంఎస్‌పీ మండల ఉపాధ్యక్షుడు గోపిదిన్నె మల్లికార్జున, ఎమ్మా ర్పీఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వెంకటేష్, చిన్నికృష్ణ, బొజ్జప్ప, వెంకటరమణ, పాపిరెడ్డిగారిపల్లె ఆదెప్ప, లక్ష్మన్న, ఎంఎస్‌పీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ

### - ఎంఈవో త్యాగరాజు

తంబళ్లపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:



ప్రపంచంలోని అంధుల అక్షర పరి జ్ఞానాన్ని ప్రబోధించిన అక్షర ప్రధాత లూ యిస్ బ్రెయిలీ వారి పాలిట దైవమని ఎం ఈవో త్యాగరాజు ప్రశంసించారు. బుధ వా రం స్థానిక భవిత సెంటర్‌లో లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వంలో ఉన్న వారి కోసం లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించడం ఆయన ముందుచూపునకు నిదర్శనమని వారి పాలిట ఆయన చిరస్మరణీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు ఉషారాణి, ఐఈఆర్‌టీ టీచర్ అనురాధ, సీఆర్పీ సుధాకర్, కేర్ గివర్ గంగా రత్నం మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్‌గా మాదన విజయ కుమార్

బద్వేలు అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో)కడప జిల్లా ఛైర్మన్‌గా యుటిఎఫ్ జిల్లా అధ్య క్షుడు మాదన విజయకుమార్ ఏకగ్రీవముగా ఎన్నిక య్యారు. మంగళవారం సాయంత్రం కడవ పట్టణంలో ని సిఎస్ఐ ఉన్నత పాఠశాలలో జరిగిన ఫ్యాప్టో జిల్లా కా ర్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో బద్వేలుకు చెందిన మాదన విజయ కుమార్ ను జిల్లా ఛైర్మన్ గా ఎన్నుకున్నారు. విజయ కుమార్ ప్రస్తుతం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగు తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ఉపా ధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఏర్పాటై కొనసాగుతున్నది. ఫ్యాప్టోను జిల్లాలకు విస్తరించేందుకు మంగళవారం ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ ఈ ఎన్నిక నిర్వహించింది. విజయకుమార్ విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకునిగా ఉంటూ పలు ఉద్యమాల లో పాల్గొనడంతో పాటు, ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘ నాయకునిగా విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యలపై అవగాహన కలిగి పోరాటాలు నిర్వహిస్తుండటంతో ఫ్యా ప్టో జిల్లా ఛైర్మన్ గా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మా దన విజయ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలకు మరింత ప్రా ధాన్యత ఇస్తూ విద్యారంగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## కొత్త పెన్షన్లు మంజూరైన వారికి పెన్షన్ అందజేత

కేవి.పల్లె, జనవరి 4

ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పంచాయతీలో గర్నిమిట్టలో జగనన్న ప్రవేశపెట్టిన పెన్షన్ కానుకను ఈసంవత్సరంలో కొత్తగా మంజూరైన పెన్షన్లు బుధవారం మండల జడ్పీటీసీ గజ్జల శ్రుతిశీనురెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సిగ్మతుల్లా, మండల ప్రత్యేక ఆహ్వానితులు వెంకటరమణ, గ్రామ సర్పంచి రమణమ్మ, వైస్ సర్పంచి వేణుగోపాల్, వార్డుమెంబర్లు ముబారక్, చలపతి, నాయకులు ఎల్లయ్య, బలరాం రెడ్డి, నాగిరెడ్డి, జయచంద్రారెడ్డి, సచివాలయ స్టాఫ్, వలంటీర్లు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకొన్న సిఎం జగన్

కలికిరి, జనవరి 4 ప్రభాతవార్త:

ఎన్నికల ముందు రాష్ట్రంలోని అవ్వాతాతలకు ఫించన్ పెంచుతానని ఇచ్చిన హామీని ప్రస్తుతం సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకొన్నారని మేడికుర్తి సర్పంచ్ నాగవేణి అన్నారు. బుధవారం పంచాయితీలో కొత్తగా మంజూరైన వైఎస్ఆర్ ఫించన్లను సర్పంచ్ పించన్ దారులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మేడికుర్తి పంచాయితీ వైసిపి పార్టీ ఇన్‌ఛార్జ్ రత్నశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి అల్లాభక్షు, వైసిపి మైనార్టీ నాయకులు జిలావర్, కార్యదర్శి రమేష్‌బాబు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## పెన్షన్ల పంపిణీలో కలెక్టర్, ఎమ్మెల్యేలు

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త:**



పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముందుకు వెలుతోందని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్. ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్‌వి ఆర్ కళ్యాణ మండపంలో అవ్వా తాతలకు, అక్కాచెల్లెమ్మలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 7020 మందికి నూతన పించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈనెల నుంచి పెన్షన్ రూ.2750లు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో 2.18,101 మందికి రూ.6.51కోట్లు పెన్షన్ ఇస్తున్నా మన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచామన్నారు. ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అవ్వా తాతలకు పెన్షన్లుపెంచడంతో వారి ముఖాల్లో చిరనవ్వులు కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, జడ్పీటిసి ఉదయ్ కుమార్, కమీషనర్ ప్రమీళ, డిఆర్‌డిఏ పీడి సత్యనారాయణ, ఎంపిడిఓ తాజ్‌మస్రూన్, అధికారులు పాల్గొన్నారు.

# 8న కురబ మండల కమిటీలు ఎన్నిక

## రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార:**



పట్టణంలోని ఎగువ కురవంకలో ఉన్న రాష్ట్ర కురవసంఘం కార్యాలయంలో ఈనెల 8న ఆదివారం కురబ మండల కమిటీలు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలి పారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం లోని రూరల్, నిమ్మనపల్లె, రామ సముద్రం మండలం కురబ మండల కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీల ఏర్పాటుకు నియోజకవర్గం లోని మూడు మండలాల కురబ కుల బాంధువులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కమిటీలో ఎన్నుకొన్నవారు కురబసంఘం బలోపే తానికి కృషి చేయాలన్నారు.

# పెన్షన్లలతో అవ్వాతాతల్లో చిరునవ్వు

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార:**



ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పెన్షన్లతో అవ్వాతాతల మొఖాల్లో చిరునవ్వు కనిపిస్తోందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి తెలిపారు. బుధవారం కురవంకలోని సచివాలయంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను అవ్వాతాత లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ.2750లకు పెంచడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. అర్హులైన పేదలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులుగా ఉండి పెన్షన్ అందని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

# చంద్రబాబును కలిసిన గంటా నరహరి

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త :**



తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబునాయుడును బుధవారం రాజంపేట టిడిపి పార్లీమెంటు అభ్యర్థి గంటా నరహరి కలిశారు. చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా బెంగుళూరు ఏయిర్‌పోర్టులో ఆయన చంద్రబాబును కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయనతో పాటు తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు, రాజంపేట టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, మదనపల్లె నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామ్‌నాయుడు, ఎస్ఎస్. మస్తాన్‌లు కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# నీరుగట్టువారిపల్లె హోటళ్ళలో మద్యం జోరు

**మదనపల్లె, జనవరి 4 ప్రభాతవార్త:**

పట్టణంలో ప్రధాన ప్రాంతంగా ఉన్న నీరుగట్టువారిపల్లెలోని చిన్న చిన్న హోటళ్ళలో మద్యం జోరుగా సేవిస్తుండడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. హోటళ్ళల్లో మద్యం సేవించే విధానాన్ని అరికట్టాలని పలువురు కోరుతున్నారు. నీరుగట్టువారిపల్లెలో ప్రధాన వ్యవసాయ మార్కెట్ యార్డు ఉండడం వల్ల రైతులు నిత్యం ఆ ప్రాంతంలో రద్దీగా ఉంటారు. అదే విధంగా చేనేతకార్మికులు ఎక్కువగా నివసించే ప్రాంతం కావడంతో హోటళ్ళలో మద్యం సేవిస్తుండడం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు చెబుతున్నారు. అంతేకాకుండా మార్కెట్‌యార్డు సమీప ప్రాంతాల్లో నాటుసారా విక్రయాలు కూడా ఎక్కువగా జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. సంబంధిత ఎక్సైజ్, సెబ్ పోలీసులు, స్థానిక లాఅండ్‌అర్డర్ పోలీసులు హోటళ్ళపై దాడులు నిర్వహించి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# వైసిపి ప్రభుత్వ ఏర్పాటుకు మళ్ళీ సహకరిద్దాం

## సర్పంచ్ మెహర్‌తాజ్‌జమీర్‌అలీఖాన్

**గుర్రంకొండ, జనవరి 4, ప్రభాతవార్త**



రాబోవు ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిద్దామని గుర్రంకొండ సర్పంచ్ మెహర్‌తాజ్ జమీర్ అలీఖాన్ అన్నారు. బుధవారం స్థానిక గ్రామ సచివాలయంలో కొత్త పెన్షన్‌లు 53 పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసి ఖధీర్, సర్పంచ్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌లకు దరఖాస్తు చేసుకొన్న వారికి మంజూరు చేయడంలో ముందుందని అన్నారు. ఈనెల నుండీ పెన్షన్‌కు తిరిగీ పెంచిన రూ. 250తో మొత్తం రూ. 2750 కి చేరిందని అన్నారు. పెన్షన్ తో ఎంతోమంది అనాధులు జీవిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమలత, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, మనికుమార్, నాయకులు నూర్, వలి, అన్వర్ పాల్గొన్నారు.

# అంధులకు లూయిూ బ్రెయిన్ ఆదర్శ ప్రాయుడు

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:**



అంధులకు లిపి కల్పించి అందరికీ ఆదర్శ ప్రాయుడు లూయిూ బ్రెయిన్ అయ్యాడని ఎంఈవో చక్రే నాయక్ పేర్కొన్నారు. లూయిూ బ్రెయిన్ జన్మదిన సందర్భంగా బుధవారం స్థానిక భవిత కార్యాలయంలో కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్యారీస్‌లో క్రూవే గ్రామంలో జన్మించి తల్లిదండ్రులకు తోడుగా ఉంటూ నాలుగు సంవత్సరాల వయసులో తన రెండు కళ్లు పోగొట్టుకొని అంధుడయ్యాడైన లూయిూ ఎలా ప్రతి అంధుడు ఇబ్బందులు పడకూడదని వాలంటైన్ హ్యూ ప్రారంభించి లైన్ టైప్ పద్ధతిలో 12 చుక్కల లిపిని కనుగొని అంధులకు విద్యను అందించారు. అంతేకాకుండా ఈ 12 చుక్కలు కష్టంగా ఉండడంతో ఆరు చుక్కలకు తగ్గించి అంధులకు అర్థమయ్యే రీతిలో లిపి అందించారన్నారు. ఎంతో మంది అంధులు తన అవిటి తనాన్ని మరిచిపోయి ఉన్నత స్థాయిలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందజేశారు. భవిత ఉపాధ్యాయుడు జనార్ధన్, సీఆర్పీలు చంద్రకళ, శశికళ, రామ్మోహన్, ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు మాదిరి ప్రశ్నాపత్రాలు పంపిణీ

**పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త:**

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదవతరగతి విద్యార్థులకు మాదిరి ప్రశ్నావలి నమూనా పత్రాలను ఉచితంగా అందజేశారు. ఈ పత్రాపత్రాలను ఇంగ్లీష్, తెలుగు మీడియ విద్యార్థులకు యూటిఎఫ్ ఆధ్వర్యంలో సులభతరంగా ఉండే విధంగా విద్యార్థులకు ఉచితంగా పుస్తకరూపంలో అందజేయడం జరిగింది. బుధవారం అయ్యప్పరెడ్డికాలనీ జడ్పి బాలికోన్నత పాఠశాలలో ఈ పత్రాను సంబంధిత సబ్జెక్టుల ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. జిల్లా యూటిఎఫ్ సహాధ్య క్షులు ఎస్.శివారెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పదవతరగతి పునాదని వారి బంగారు భవిష్యత్తు దృష్ట్యా, ఉచింగా అర్థమయ్యే రీతిలో ఈ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.మునిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ క్రిష్ణారెడ్డి, సుధాకర్, మండల కోశాధికారి పి.మస్తాన్, పాఠశాల ప్రధానోపా ద్యాయులు జయమ్మ, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఎస్‌పి ఆవిర్భావ దినోత్సవం

**పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త:**



పీలేరులో ఎంఎస్‌పి 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నా రు. ఈ సందర్భంగా ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ సమసమాజ స్థాపనే రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడం, 2024 ఎన్నికల్లో ఎంఎస్‌పి బలమైన శక్తిగా నిలుస్తాందని తెలిపారు. ముందుగా ఈ ఎంఎస్‌పి దినోత్సవం సందర్భంగా పీలేరులోని పంచాయితీమిట్టమీద ఎంఎస్‌పి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు పంచుకొన్నారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎన్.సుధాకర్‌బాబుతో పాటు ఎంఆర్‌పిఎస్ జిల్లా కోకన్వీనర్ సద్దల ప్రేమకుమార్ మాదిగ, ఎంఎస్‌పి నాయకులు తిమ్మయ్య, ప్రసాద్, శివకుమార్, శ్రీనివాసులు, కుమార్, ఎరెడ్డి. మైనార్టీ నాయకులు వెల్డింగ్ బాషా, బిసి నాయకులు చల్లా శ్రీరాములు, సాయి, నవీన్, జనార్థన్, రెడ్డిస్ యాదవ్, రాకేష్, హేమంత్, గంగాదర్, శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.

# ఆపస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పీలేరు, జనవరి 4 ప్రభాతవార్త:**



పీలేరు మండలంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, గవర్నమెంటు హైస్కూల్, జడ్పి బాలికల హైస్కూల్, మెయిన్ హైస్కెల్‌లో అపస్ జిల్లా అధ్యక్షులు కె.రమణారెడ్డిచే 2023 నూతన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ క్యాలెండర్‌లో గురుశిష్య సంబంధాలపై చిత్రాలు ముద్రించడంతో సంతోషంగా ఉందని పలువురు ఉపాధ్యాకులు అన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలాజినాయక్, హెచ్‌ఎంలు రంగనాథ్‌రెడ్డి, జయమ్మ, ఆపస్ జిల్లా ఉపాద్యక్షులు రవీంద్రరెడ్డి, మండల అధ్యక్షులు మాండవ్య రెడ్డి, ఉపాధ్యాయులు జానం సుజాత, సౌజన్య, శ్రీకళ, కిషోర్ కుమార్‌రెడ్డి, సురేష్ మీనాకుమారి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు

# జిల్లా ఆసుపత్రిలో ఎన్‌క్యూఏఎస్ బృందం తనిఖీలు

**మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త:**



మదనపల్లె జిల్లా ఆసుపత్రిని నేషనల్ క్యాలీటీ అసోసియేషన్ స్టాండర్డ్ (ఎన్‌య్యూఏఎస్) బృందం బుధవారం తనిఖీ నిర్వహించారు. ఈ బృందం మూడు రోజులు పాటు జిల్లా ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించి ఉన్నతాధికారులకు నివేధికలను అందజేయనున్నారు. దీంతో ఆసుపత్రికి సర్టిఫికెట్ లభిస్తుంది. కేంద్ర బృంధంలో డాక్టర్ అమిత,డాక్టర్ సింథిల్ కుమార్, డాక్టర్ అబ్దుల్‌రెహమాన్‌లు ఉన్నారు. వీరి వెంట రాష్ట్ర ప్రతినిధి జ్యోతిరెడ్డి జిల్లా ప్రతినిధి ప్రబావతిలు ఉన్నారు. ఈ బృందం ఉదయం 9గంట లకు చేరుకోవడంతో మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ ఆంజనేయులు ముందుగా ఆసుపత్రికి సంబంధించిన వివరాలను తెలిపారు. రోగులకు సకాలంలో ప్రభత్వం కల్పిస్తున్న మౌళిక వస్తువులు సక్రమంగా చేరుతున్నాయా లేదా విచారించారు. రికార్డుగది, ల్యాబ్, ఓపి సేవలు, ఎమర్జెన్సీ గది, ఐసియూ, డయాలసీస్; ఏఆంటి ఐసిటిసి విభాగాలను పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ సూప రిండెంట్ డాక్టర్ ఆంజనేయులు, ఆర్ఎంఓ దివాకర్, నర్సింగ్ సూపరిండెంట్ నాగశ్రీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం విక్రేత అరెస్టు

**మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త:**

నిత్యం మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండవ పట్టణ సిఐ తెలిపారు. మదనపల్లె పట్టణ శివార్లలోని చంద్రాకాలనీకి చెందిన బాలరాజు నాయక్ ఇంట్లో మద్యం విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బాలరాజు నాయక్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద 14టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొన్నట్లు సిఐ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం రామ సముద్రం మండలంలో జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. రామసముద్రం మండలం ఊలపాడు గ్రామానికి చెందిన కోలార్ క్రిష్ణప్ప(54) మండలంలోని చెంబకూరు వెలుగు సిసిగా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన బి.క్రిష్ణప్ప(60)లు ద్విచక్రవాహనంలో వెలుతుండగా మార్గ మద్యంలో కుక్క అడ్డు రావడంతో వాహనం అదుపుతప్పిఇద్దరూ బొల్తా పడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన కోలార్ క్రిష్ణప్పను తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

# 12న యువశక్తి బహిరంగ సభ

**మదనపల్లెక్రైం, జనవరి 4 ప్రభాతవార్త:**



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఈనెల 12న శ్రీకాకుళం జిల్లా రణ స్థలంలో చేపట్టనున్న యువశక్తి కార్యక్రమం విజయవం చేయాలని జనసేన పార్టీ రాయల దక్షణ కోస్తా సమీక్ష పార్లమెంట్ కమిటీ సమన్వయకర్త, రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 12న యువత సమస్యలపై జనసేన పవన్‌కళ్యాన్ తలపెట్టిన యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాయలసీమ జిల్లాల్లో పర్యటించే విధంగా యువశక్తి ప్రచార రథాన్ని శుక్రవారం కదిరి నుంచి ప్రారంభించి రాయలసీమలో అన్ని జిల్లాల్లో పర్యటించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ అధ్యక్షులు అమర్‌నారాయణ, మల్లిక, శోభ, జ్యోతి, రమణారెడ్డి, ప్రవీణ్, హర్ష, సోను, నాగేంద్ర పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకొన్న సిఎం జగన్

**కలికిరి, జనవరి 4 ప్రభాతవార్త:**



ఎన్నికల ముందు రాష్ట్రంలోని అవ్వా తాతలకు ఫించన్ పెంచుతానని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకొన్నారని మేడికుర్తి సర్పంచ్ నాగవేణి అన్నారు. బుధవారం పంచాయితీలో కొత్తగా మంజూరైన వైఎస్ఆర్ ఫించన్లను సర్పంచ్ పించన్ దారులకు పంపిణీ చేశారు.కార్య క్రమంలో మేడికుర్తి పంచాయితీ వైసిపి పార్టీ ఇన్‌చార్జ్ రత్నశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి అల్లాభక్షు, వైసిపి మైనార్టీ నాయకులు జిలావర్, కార్యదర్శి రమేష్‌బాబు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఐటీలో ఇన్‌వైట్ టాక్ ఆన్ గోల్ సెట్టింగ్

**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 4, ప్రభాతవార్త:**



సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కాలేజీ బీటెక్ డిప్లొమో మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రముఖ ఇన్‌స్పైరి టీచర్ అండ్ బెస్ట్ ట్రైనర్ ప్రొఫెసర్ ఎం.ఎల్.సాయికుమార్‌చే 3, 4 తేదీల్లో రెండు రోజుల పాటు ఇన్‌వైట్ టాక్ ఆన్ గోల్ సెట్టింగ్ అనే అంశం మీద మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఇందులో ప్రొఫెసర్ సాయికుమార్ మాట్లాడుతూ విద్యార్థులుకొత్త నైపుణ్యాలను నేర్చుకుంటూ పాజిటీవ్ వర్క్‌లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దిశ, నిర్దేశం రూపొందించుకోవాలన్నారు. ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని కోరారు. కార్యక్రమంలో డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీ రాజశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్

**కడప లీగల్, జనవరి 4, ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 11న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని అదనపు జిల్లా న్యాయమూర్తి సీఎస్ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ కవిత తెలిపారు. మరింత సమాచారం కోసం 08562-258622, వాట్సాప్ నెంబర్ 9573269640 నంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రతి పిల్లవాడికి తట్టు సూది వేయించాలి

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:**



పుట్టిన ప్రతి బిడ్డకు తట్టు సూది తప్పనిసరిగా వేయించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డా.ఉషశ్రీ పేర్కొన్నారు. బుధవారం కోనంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు టీకా తప్పని సరిగా వేయించాలన్నారు. పుట్టిన బిడ్డ నుంచి 16 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా తట్టు సూది వేయించాలన్నారు. ఆయా గ్రామ సచివాలయాలలో గర్భవతులు, బిడ్డ తల్లులు అక్కడికి పిలిపించి రికార్డు ద్వారా నమోదు చేసుకొని టీకాలు వేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యులుసిద్దయ్య, సీహెచ్ఓ రవీంద్ర, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ఆదాయ పన్ను పరిమితి పెంచాలి

**కడప ఎడ్యుకేషన్, జనవరి 4, ప్రభాతవార్త:**

ఆదాయపు పన్ను పరిమితిని ఫిబ్రవరి 2023లో ప్రవేశపెట్టే యూనియన్ బడ్జెట్‌లో రూ.2.50లక్షల నుంచి రూ.5లక్షలకు పెంచాలని ఏపీ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయ ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పోగుల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం, ఆదాయ పన్ను పరిమితిని 2014 నుంచి ఇంత వరకు మార్పు చేయలేదని, వేతన జీవులు పన్ను చెల్లింపు కింద నెల జీతాన్ని చెల్లిస్తున్నారన్నారు. సెక్షన్ 80 సి కింద పొదుపు మొత్తాలను రూ. 1.50లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచాలని, పన్ను రేట్లను రూ.5లక్షలపైన 5 శాతం, రూ.10లక్షలపైన 20శాతం, రూ.20లక్షలపైన 25శాతంగా ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు రామమోహన్ రెడ్డి, కార్యదర్శి సుబ్బరాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వై.సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, మీడియాఇన్‌ఛార్జి పి.బాలకృష్ణుడు పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

**కడప ఎడ్యుకేషన్, జనవరి 4, ప్రభాతవార్త:**



కడప, అన్నమయ్య జిల్లాలో పదో తరగతి ఇంటర్ పరీక్ష ఫీజులు ఇష్టానుసారంగా, నిబంధనలకు విరుద్ధంగా అధికంగా పరీక్ష ఫీజులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమైన అధికారులపై విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టర్‌లు విజయరామరాజు, గిరీష స్పందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, జిల్లా కార్య దర్శి ఓ.నాగేంద్రబాబులు డిమాండ్ చేశారు. కడప, అన్నమయ్య జిల్లాలో పదో తరగతి పరీక్ష ఫీజు కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాల విద్యాశాఖ నిబంధనలు ప్రకారం రూ.125 తీసుకోవాల్సి ఉండగా రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు అక్రమంగా పరీక్ష ఫీజు వసూలు చేశారని పలుమార్లు కడప, అన్నమ్మ జిల్లాల విద్యాశాఖాధికారులు దేవరాజు, రాఘవరెడ్డిలకు ఫిర్యాదు చేసినా ఎటువంటి విచారణ చర్యలు తీసుకోలేదన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నగర నాయకులు ప్రశాంత్, రెహమాన్, అశోక్ పాల్గొన్నారు.

# చీకటి జీవో నెంబర్-1ను వెనక్కి తీసుకోవాలి

**కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**

స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుధవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా జిల్లా పర్యటనలు చేస్తున్న తరుణంలో ప్రజలు బాబును చూడాలని, ఆయన ప్రసంగాలు వినాలని తెదేపాపై అభిమానంతో ఉత్సాహంగా స్వచ్ఛందంగా ప్రజలు తరలివచ్చి సభలను, రోడ్డు షోలను పూర్తిగా విజయవంతం చేస్తుండడం చూసి జీర్ణించుకోలేక చీకటి జీవో నెంబర్ 1ని ప్రవేశ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కడప జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు ఖాదర్‌బాషా, ప్రభు త్వ ఆసుపత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, మాజీ ఉప మండలా ధ్యక్షుడు లోమడ వాసుదేవరెడ్డి, ఐటీడీపీ నరసింహా, అబ్దుల్ నబీ, కడప పార్ల మెంటు బీసీ ఉపాధ్యక్షులు శంకర్‌యాదవ్, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థిగా ప్రవీణ్‌ను ప్రకటించాలని యాగం చేస్తా

**ప్రొద్దుటూరు జనవరి 4, ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డికి టిడిపి అభ్యర్థిగా ప్రకటించాలంటూ యాగం చేసేందుకు సిద్ధమని, ప్రవీణ్ రెడ్డి కి మేలు జరగాలని కోరుకోవడంలో మొదటి వాడినని 32 వ వార్డు వైసిపి కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి వ్యంగ్యంగా పేర్కొన్నారు. బుధ వారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రవీణ్ టిడిపి ఇన్చార్జిగా నియమించినప్పటినుండి పోగొట్టడం సంస్కృతిని ప్రొద్దుటూరులో అమలు చేస్తున్నారని విమర్శించారు దేవనూరు కిషోర్ అనే అతను వాటర్ ప్లాంట్‌ను టిడిపి నాయకుడు ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి స్థలంలో పెట్టుకుని నెలకు 5,500 బాడుగ చెల్లిస్తున్నారు కేవలం ఎమ్మెల్యే రాజమల్లు శివప్రసాద్ రెడ్డి పై అభిమానంతో తేనీటి విందుకు ఆహ్వానించాడు అన్న కక్షతో తక్షణమే ఖాళీ చేయాలని దాడి చేయడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజలపై దాడులు చేయడమే లక్ష్యంగా టిడిపి నాయకులు పెట్టుకున్నారని విమ ర్శించారు. ముదిరెడ్డి రామమోహన్ రెడ్డి నిత్యం పెన్షన్లు పెట్టి వ్యాపారుల దగ్గర అక్రమ వసూళ్లు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు ఇప్పటికైనా ప్రజలపై దాడులు మానుకోవాలని లేదంటే చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

# జీవో నెంబర్ 1 వెనక్కు తీసుకోవాలి : కాంగ్రెస్

**కడప ఏడురోడ్లు, జనవరి 4, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన జీవో నెంబర్ వన్ వెంటనే వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి డిమాండ్ చేశా రు. బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యంగా పోరాటాలు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, దానిని అణచివేయాలని చూడడం సరైన చర్య కాదన్నారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేస్తున్నారని, ఎక్కడ ఇటువంటి ఆంక్షలు లేవని కేవలం ఏపీలో మాత్రమే ఇటువంటి ఆంక్షలు విధించడం విడ్డూరంగా ఉంద న్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ పార్టీ స్వేచ్ఛాయుత వాతావరణలో ప్రజలతో మమేకం కావాలనుకోవడం పరిపాట న్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, బీసీ సెల్ జిల్లా ఛైర్మన్ కుళాయప్ప, నగర ఉపాధ్యక్షుడు మధురెడ్డి, సూర్యుడు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం జరిగింది

**కడప ఏడురోడ్లు, జనవరి 4, ప్రభాతవార్త:**



స్థానిక బెల్లంమండి - బర్హాన్ దీన్ మసీదు లింకు రోడ్డు దశాబ్దాలుగా నిర్మాణానికి నోచుకోలేదు. అటు వైపు వెళ్లాలంటే ఎగుడు దిగుడుగా ఉంటూ ఇబ్బందికరంగా ఉండేది. ఈ విషయమై స్థానికులు కార్పొరేటర్ గౌస్‌బాషా దృష్టికి తీసుకెళ్లారు. గౌస్‌బాషా (చాక్లెట్) డిప్యూటీ సీఎం ఎస్.బి. అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులకు తెలిపారు. అందుకు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణానికి ఆదేశించడంతో రోడ్డు ఎట్టకేలకు నిర్మాణం జరిగింది. ఈ సందర్భంగా గౌస్‌బాషా మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి సహకరించిన డిప్యూటీ సీఎం, మేయర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# తమిళనాడు రాష్ట్రంలో కడప ఉర్దూ నాటికలు

**కడప ఏడురోడ్లు, జనవరి 4, ప్రభాతవార్త:**



న్యూఢిల్లీ నేషనల్ కౌన్సిల్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఉర్దూ లాంగ్వేజ్,తమిళనాడు రాష్ట్రం వానంబాడి ముస్లిం ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వ ర్యంలో ఈనెల 3 నుంచి 11 వరకు నిర్వహించనున్న 25వ నేషనల్ ఉర్దూ బుక్ ఫెర్ తమిళనాడు వానంబాడి ఇస్లా మియా కళాశాల మైదానంలో నిర్వహించ నున్నట్లు కడప కామెడీ షో, మైమ్, మిమిక్రీ ఫ్యాన్స్ డ్రెస్, ఏకపాత్రాభినయంతో పాటు ఉర్దూ నాటికలు కొడా, గూడ్ కి ముఖ్లియా ప్రదర్శించనున్నారని రాయలసీమ ఉర్దూ రైటర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి సత్తార్ ఫైజీ తెలిపారు. ఉర్దూ కళాకారుల బృందంలో దాదాపు 15 మంది పాల్గొననున్నారని నాటక రచయితలు ప్రొఫెసర్ ఖాసీంఅలీఖాన్, ఇఫ్తెఖార్ జమాల్, సత్తార్ ఫైజీ, అసిస్టెంట్ డైరెక్టర్ మగ్బుల్ అహ్మద్‌లు పాల్గొననున్నారు.

# భావన టౌన్‌షిప్ ఆక్రమణల నుంచి కాపాడాలని

## అఖిలపక్ష కమిటీ 9వ తేదీ నుంచి రిలే నిరాహారదీక్షలు

**కడప ఏడురోడ్లు, జనవరి 4, ప్రభాతవార్త:**



చింతకొమ్మదిన్నె మండలం మూలవంక వద్ద ఉన్న పాత నేషనల్ హైవే రోడ్డుతో సహా ఆ చుట్టుపక్కల ఉన్న దాదాపు 50 ఎకరాల ప్రభుత్వ భూములను బుద్ధ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అనే రియల్ ఎస్టేట్ మాఫియా భావన టౌన్‌షిప్ పేరుతో నిర్మిస్తున్న ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకునే వరకు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరిప్రసాద్‌లు బుధవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావన టౌన్‌షిప్‌ను, రోడ్డును స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్షలను అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శంకర్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి మగ్బూల్ బాషా, రైతు సంఘం నాయకులు ప్రతాప్‌రెడ్డి, మునిరెడ్డిలు పాల్గొన్నారు.

# రోడ్లపై సభలు, ర్యాలీల నిషేదం ఉపసంహరించుకోవాలి

## కాంగ్రెస్ డిమాండ్

**పోరుమామిళ్ళ, జనవరి 4 ప్రభాతవార్త**



రాష్ట్రంలో రోడ్లపై సభలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన, జీవో నెంబర్ 1ని వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. చంద్రబాబు పర్యటనలో భాగంగా కందుకూరు, గుంటూరు లో జరిగిన అపశృతిని దృష్టిలో పెట్టుకొని, రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్వహణ లోపాలను కప్పిపుచ్చుకోవడానికి వీలు లేక చివరకు జీవో నెంబర్ 1 తీసుకో రావడం, అప్రజాస్వామికమని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉండగా మీరు ర్యాలీలు , రోడ్ షోలు నిర్వహించి అధికారంలోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వం ఇలాంటి జీవోలు విడుదల చేసి ఉంటే, మీరు రోడ్ షోలు చేసేవారా అని ఆయన ప్రశ్నించారు. మొన్న రాష్ట్రంలో జరిగిన రెండు సంఘటనలను బూచిగా చూపి, ఎప్పుడో బ్రిటిష్ కాలం నాటి చట్టాలలో ఉన్న లొసుగులను జీవోలుగా మార్చి, ఇప్పుడు అమలులోకి తీసుకురావడం చాలా దుర్మార్గమని వెంటనే జీవో నెంబర్ 1 ఉపసంహరించుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగి శ్రీను, ముజాహిద్ పాల్గొన్నారు.

# రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**

జనవరి 6వ తేదీ కమలాపురం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ), ఎస్ఈఈడీఏపీ, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎన్‌బీవీ శేష చలపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాకు కియా మోటార్స్, ఇండియా, షిర్డీ సాయి ఎలక్ట్రికల్, మెడ్‌ప్లస్ కంపెనీలు హాజరవుతాయన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లమో విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి రూ.10వేలు విరాళం

**లక్కిరెడ్డిపల్లె, జనవరి 4, ప్రభాతవార్త:**



గద్దగుండ్ల రాచపల్లి వద్ద నామాల గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న ధర్మశాస్త్ర ఆలయ నిర్మాణానికి రామాపురం మండలంలో విద్యుత్తు శాఖ ఏఈగా పని చేస్తున్న లక్కిరెడ్డిపల్లె వరప్రసాద్‌రెడ్డి బుధవారం ఆలయ కమిటీ ఛైర్మన్ సెల్లు గంగరాజుకు రూ.10వేలు విరాళం అందజేశారు. నామాలగుట్టపై నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు. మూడు సంవత్సరాల నుంచి కార్తీకమాసం మొదలుకొని అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం వరకు మాల ధరించిన అయ్యప్ప భక్తులందరికీ మధ్యాహ్నం రాత్రి బిక్ష ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గాలివీటి సురేంద్రా రెడ్డి, సుధీర్‌కుమార్, నాగేంద్ర బాబు, వెంకటేశ్వర్లు, స్వామి, రామాంజ నేయ స్వామి, జగన్‌మోహన్‌రెడ్డి, ఏడుకొండలు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## హౌసింగ్ సిబ్బందితో సమావేశం

**- ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్**

**పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలోని హౌసింగ్ సిబ్బందితో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని హౌసింగ్‌సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో జగనన్న గృహాలు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే సిబ్బందికి పలు సూచనలు చేశారు. సకాలంలో పనులు పూర్తి కాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముమ్మరంగా రాజగోపురం నిర్మాణ పనులు

**పెండ్లిమర్రి, జనవరి 4, ప్రభాతవార్త:**



శ్రీమల్లేశ్వర స్వామి దేవస్థానం పొలతల క్షేత్రంలో ఆలయ నిధులతో 5 స్టోర్ రాజగోపుర నిర్మాణం మరియు ప్రకారం పనులు బుధవారం దేవాదాయశాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ శేఖర్ మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజినీర్ కె.గంగయ్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకారం పొడిగింపు పనులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పనిలో చేపట్టాల్సిన విధి విధానాలు, పటిష్ట భద్రతకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం స్వామి వారికి, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కబడ్డీ ఛాంఫియన్‌షిప్ 2023 పోస్టర్ ఆవిష్కరణ

**-కార్యక్రమంలో పాల్గొన్న డిఈవో రాఘవరెడ్డి**

**రాయచోటి టౌన్.జనవరి 04 ప్రభాతవార్త**



రాయచోటి పట్టణ పరిధిలోని ఐకె పాఠశాల నందు యూత్ ఐకాన్ ఆర్గనైజర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో డీఈవో రాఘవరెడ్డి చేతులు మీదుగా జిల్లా స్థాయి కబడ్డీ చాంపిన్ షిప్ 2023 పోస్టర్ ఆవిష్కరణ చేశారు. బుధవారం ఐకె పాఠశాల నందు డీఈవో రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉన్నత పాఠశాల ప్రభుత్వ, ప్రవేట్ విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇలాంటి గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెల 30, 31, ఫిబ్రవరి 1వ తేదీన ఐకె ఒలంపియాడ్ పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో అన్ని పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన వచ్చని తెలిపారు. పాల్గొనేవారు రిజిస్టర్ చేసుకోవాలి అంటే 6281453550 నంబర్‌ను సం ప్రదించాలన్నారు. శ్రీనివాసరాజు మాట్లాడుతూ కబడ్డీ ఛాంపిన్‌షిప్ 2023కు సంబంధించి నేటి నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని రిజిస్ట్రేషన్ మరియు ఎంట్రీ ఫీజు ఎటువంటిది లేదని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలానే ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించడానికి ముందుకు వొచ్చిన ఐకే పాఠశాల యాజమాన్యం నీ అభినందించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు, ఐకె పాఠశాల కరస్పాండెంట్ ఇషాక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి టౌన్.జనవరి 04 ప్రభాతవార్త**

రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి బుధవారం బెంగళూరు విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య రాయచోటి నియోజకవర్గంలో తేదేపాకు బలమైన ఓట్లు ఉన్నాయని ప్రజాస్పందన బలంగా ఉందని కావునా తెలుగుదేశం నాయకులు ప్రజల్లోకి వెళ్లి వైసిపి అరాచకాలు అక్రమాలు అవినీతి భూ కబ్జాలు ఇసుక దందాలు, ధరలు పెంపు తదితర ముఖ్యమైన వాటిని ప్రజలకు వివరించి చైతన్య పరచాలని రాంప్రసాద్‌రెడ్డికి సూచించారు. ఈయనతో పాటు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ నాయకుడు గంటా నరహరి కూడా చంద్రబాబును కలిశారు.

## పశువైద్య ఆసుపత్రులను ఆకస్మిక తనిఖీ చేసిన జెడి గుణశేఖర్ పిల్లై

**రామాపురం.జనవరి 04 ప్రభాతవార్త**



మండలంలోని రామాపురం, నీలకంఠరావుపేట, గువ్వలచెరువు, పశువైద్య ఆసుపత్రులను బుదవారం అన్నమయ్య జిల్లా పశు వైద్యాధికారి జాయింట్ డైరెక్టర్ గుణశేఖర్ పిల్లై ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని నీలకంఠ రావుపేట పశువైద్య కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పశువులకు సంబంధించి వైఎస్సార్ భీమా కొద్దిపాటిగా ప్రభుత్వ మార్పులు చేసిందన్నారు. జగనన్న పాల విలువ భవన నిర్మాణాలను పరిశలించామన్నారు. అన్నమయ్య జిల్లాలో ఐదు పాల ఉత్పత్తి కేంద్రాలను ఏరా ్పటు చేశామన్నారు. అందులో రామాపురం, నూలివీడు, బురకాల యకోల, వెలిగల్లు, సిద్దవరం, గ్రామాల్లో ఏర్పాటు చేశామన్నారు. పశువులకు జబ్బులు వస్తే మందుల కొరత ఉండదన్నారు. పశువుల కలిగిన రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు పొందిన లబ్దిదారులకు బ్యాంక్ నుంచి 1.60 లక్షల రూపాయలు రుణం ఇస్తామన్నారు. పశుగ్రాసం కింద రైతులకు 75శాతంతో సిబ్సిడితో 370 టన్నులు గడ్డి విత్తనాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు ప్రవీణ్‌కుమార్, సరోజకీర్తన, విష్ణువర్దన్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హరేరామ్ ట్రస్టు వ్యాను బోల్తా

**సకాలంలో స్పందించి ఆసుపత్రికి చేర్చిన జగన్‌రాజు**

**రాజంపేట అర్బన్, జనవరి 4 ప్రభాతవార్త**



రాజంపేట హరేరామ్ ట్రస్టు వాహనం బుధవారం రాయచోటికి వెళుతుండగా ఎస్ఆర్ పాలెం సమీపంలో అదుపు తప్పి వ్యాను బోల్తాపడింది. ఈ ప్రమాదంలో 8 మందికి గాయాలయ్యాయి. రాజంపేటకు వస్తున్న తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ 8 మంది హరేరామ్ ట్రస్టు సభ్యులను తన కారులో రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు. గాయపడ్డ వారికి ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ అనిల్‌కుమార్‌తో మాట్లాడారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ పేర్కొన్నారు. అనంతరం గాయపడ్డ భక్తులను పరామర్శించి ఏ అవసరమైనా ఎలాంటి ఇబ్బంది ఉన్నా సత్వరం స్పందిస్తామని వారి హామీ ఇచ్చారు. సకాలంలో ప్రమాదం జరిగిన వెంటనే మానవత్వంతో స్పందించి ఆసుపత్రికి చేర్చిన జగన్‌మోహన్‌రాజుకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## రాయచోటి అభివృద్ధికి చేపట్టిన పనులను వేగవంతం చేయాలి

**-వెలిగల్లు రిజర్వాయర్ లో బోటింగ్, శిల్పారామం ఏర్పాటుకు చర్యలు తీసుకోండి**

**-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

**రాయచోటి.జనవరి 04 ప్రభాతవార్త**



రాయచోటి అభివృద్ధికి చేపట్టిన వివిధ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధించిన జిల్లా కలెక్టరేట్‌లో బుదవారం పట్టణ అభివృద్ధిపై జరిగన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖలు సమర్దవంతమైన ప్రతిపాదనలను సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా ఆర్‌అండ్‌బి చేపట్టనున్న రాజంపేట కదిరి తూమ్‌కూరు నాలుగు వరసల రహదారి సీసీ కాలువలతో రహదారి విస్తరణ బైపాస్‌రోడ్డు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌ల బంగ్లాలు, ఎస్పీ, ఆర్డివో ఆఫీస్ కార్యాలయాల భవనాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమరి ్పంచాలన్నారు. అలాగే పబ్లిక్ హెల్త్ శాఖ ద్వారా వాటర్ సప్లై మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రతిపాదన భూసేకరణకు సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రాయచోటిలో పర్యాటక అభివృద్ధికి గాను వెలిగల్లు రిజర్వాయర్‌లో బోటింగ్ ఏర్పాటు, ప్రాజెక్ట్ వద్ద రిసార్ట్స్ పర్యాటకుల కొరకు కాటేజీలు, పిల్లల పార్కు ప్రహరీగోడ ఏర్పాటు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే శిల్పారామం ఏర్పాటు అందులో స్టాల్స్, రెస్టారెంట్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. యువజన సర్వీస్‌ల శాఖ ద్వారా స్టేడియం, కాంప్లెక్స్, మల్టిపర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. ప్రతిపాదన స్థలంలో ఉన్న ముళ్లమొక్కలు, పిచ్చిమొక్కలు తొలగించి భూమిని చదును చేసి అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. వీరభద్రస్వామి ఆలయం వద్ద యాత్రికుల కోసం రూములు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో రాయచోటి ఆర్డివో రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ ఆర్.రాంబాబు, ఇరిగేషన్ అధికారి క్రిష్ణమూర్తి, పర్యాటక అధికారి నాగభూషణం, ఆర్‌అండ్‌బి డిఈ సురేష్ నాయక్, పబ్లిక్ హెల్త్ స్టేప్ ఫారెస్ట్ అధికారులు, శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**-మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి**

**రామాపురం.జనవరి 04 ప్రభాతవార్త**



ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న జగన్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని రాయచోటి నియోజకవర్గం టీడిపి ఇన్‌చార్జ్ ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుదవారం మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ పరిధిలోని దర్గా సమీపంలో కార్యక్రమానికి హాజరై అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజా ఆదరణ చూడలేక ప్రత్యేక జీవో జారీ చేసి సమావేశాలు, బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించకుండా అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక జీవో తీసుకొచ్చి ప్రజా గొంతును నొక్కుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రజలు బుద్ది చెబుతారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే భూ కుంభకోణాలుపై విచారణ చేపట్టి దొంగపట్టాలను రద్దుచేసి క్రిమినల్ కేసులు పెడతామన్నారు. ఒక టీవి ఛానల్ కూడా లేదనడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అనంతరం దర్గాలో ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో ముస్లీంల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆలమూరు రఫీ, బిసి సాధికార సమితి బాల ఏకరి రాష్ట్రకన్వీనర్ శివప్రసాద్, మండల మైనార్టీ నాయకులు మహబూబ్‌బాష, సుభాన్బాషా, మస్తాన్‌వలి, షబీర్, నాగబసిరెడ్డి, రాజారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, జెసిబి నాగేంద్ర, బాషవలి, మహమ్మద్, ఆర్మీయన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూయాబ్రెయిల్ జయంతి వేడుకలు

**పులివెందుల, జనవరి 4, ప్రభాతవార్త :**



పులివెందులలోని భవిత కేంద్రంలో బుధవారం లూయాబ్రెయిల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ సీఐ రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి లూయాబ్రెయిల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేకు కట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశారు. మానవతా సంస్థ సభ్యులు, సంస్థ లైబ్రేరియన్ క్రిష్ణకిషోర దివ్యాంగులకు సమకూర్చిన దుప్పట్లను సీఐ చేతుల మీదుగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు కొండారెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు

## వైఎస్ఆర్ బీమా జీవితానికి భరోసా

**పులివెందుల రూరల్, జనవరి 4, ప్రభాతవార్త :**



వైఎస్ఆర్ బీమా పేద ప్రజలకు భరోసా ఇస్తుందని 8వ వార్డు కౌన్సిలరు శైలజ అన్నారు. బుధవారం పట్టణంలోని 8వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన టైలరు చంటి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం వైఎస్ఆర్ బీమా కింద రూ.లక్ష మొత్తాన్ని నామినీ అయిన మృతుని భార్యకు కౌన్సిలరు చేతుల మీదుగా అందించారు. వైఎస్ఆర్ బీమా పథకం ఎంతో ప్రయోజనకరం అని తెలిపారు.

## 600లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**వేంపల్లె, జనవరి 4, ప్రభాతవార్త :**



వేంపల్లె మండలంలోని బక్కన్నగారిపల్లె శివారులో 600లీటర్ల బెల్లం ఊటను బుధవారం ధ్వంసం చేసినట్లు వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు అక్రమ మద్యం, నాటుసారా తయారీ స్థావరాలపై సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. అలాగే 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి పాల్పడిన వెంకటయ్యను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రంగసముద్రం పంచాయతీలో నూతన పెన్షన్లు పంపిణి

**పోరుమామిళ్ళ రూరల్, జనవరి 4 ప్రభాతవార్త :**



రంగసముద్రం పంచాయతీలోని స్త్రీ శక్తి భవన్‌లో బుధవారం నూతన పెన్షన్లను ఎమ్మెల్యే డాక్టర్ సుధ రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన పంపిణీ చేశారు. సిఎం జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం 250 రూపాయలు పింఛన్ పెంపు కార్యక్రమం నిర్వహిస్తూ నేటితో ఆ పింఛన్ 2750 చేరుగా నూతనంగా రంగసముద్రం పంచాయతీలో వృద్ధులు వికలాంగులు వితంతువులు 40 మందికి పెన్షన్లు పంపిణీ చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు ఇంటి వద్దకే చేరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ వైస్ ఎంపీపీలు సి భాష, రాజశేఖర్ ఎంపిటీసీ కల్వకురి రమణ యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి వార్డు మెంబర్స్ వెంకటసుబ్బయ్య రుద్రవరం ప్రసాద్ హబీబ్, కోఆప్షన్ అల్లా, రాళ్లపల్లి రవి పట్టణాధ్యక్షులు వసంతరాయులు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు సంక్రాంతి కానుకగా వస్త్రాలు వితరణ

**మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి సేవలు అభినందనీయం**

**- ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమ నిర్వాహకులు రవి కుమార్**

**బద్వేలు అర్బన్, జనవరి 04 ప్రభాతవార్త :**



సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, సతీమణి లక్షుమ్మ, కుమార్తె కళ్యాణి జన్మ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు చీరెలు, లంగాలు, పంచలు, టవళ్ళతో పాటు రుచికరమైన భోజనం, పండ్లు వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి చేతుల మీదుగా అందజేసి వృద్ధుల బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి మాట్లాడుతూ అనేక కారణాలతో ఆసరా కోల్పోయి నిరాశ్రయుల ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాధ వృద్ధులకు సంక్రాంతి పండుగ రోజు ప్రతి ఒక్క



రూ కొత్త వస్త్రాలు ధరించి అందరి మాదిరే ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వృద్ధులందరికీ తమ కుమార్తె జన్మ దినోత్సవం పురస్కరించుకొని వస్త్రాలను అందజేయడం తమకు ఎంతో ఆనందదాయకంగా ఉందన్నారు. అనంతరం ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ముందస్తుగా మున్సిపల్ వైస్ ఛైర్మెన్ గోపాలస్వామి తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలో ఉండే అనాధ వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరం అన్నారు. వృద్ధుల పట్ల వారు చూపుతున్న ప్రేమ, ఆప్యాయత ఎనలేనివన్నారు. అనంతరం గోపాలస్వామి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## వృద్ధుల ఆనందమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

**- వైసీపీ యువ నాయకులు సింగసాని రాజేష్**

**బద్వేలు అర్బన్, జనవరి 04 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో అవ్వా, తాతలకు పింఛన్ పెంపుపై ఇచ్చిన హామీని అనతి కాలంలోనే 2750 రూపాయలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే సాధ్యమైందని వైసీపీ యువ నాయకులు సింగసాని రాజేష్ అన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పింఛన్ వారోత్సవాలలో భాగంగా బుధవారం 5వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను వైసీపీ సీనియర్ నాయకులు సింగసాని శివయ్య, యువ నాయకులు సింగసాని రాజేష్ చేతుల మీదుగా వార్డులో అవ్వా, తాతలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పేదల పక్షపాతి అని నిరూపించుకోవడానికి సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు మాట తప్పకుండా, మడమ తిప్పకుండా ప్రతి సంక్షేమ పథకం ప్రజల వద్దకు చేరే విధంగా సచివాలయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా కృషి చేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇటీవల నూతనంగా పెంచిన పింఛన్‌తో 2750 రూపాయలు ఒక్కొక్క కుటుంబానికి ప్రతి నెలా తెల్లవారక ముందే వాలంటీరు వ్యవస్థ ద్వారా అవ్వా, తాతలకు అందజేయడం ఎంతో అభినందనీయం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని, రాబోవు రోజులలో మరెన్నో సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రమణయ్య, సాయి, వెంకట సుబ్బయ్య, 5వ వార్డు వాలంటీరు సుకుమార్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజలలోకి వెళ్లండి టీడిపికి పూర్వ వైభవం రావాలి



**రాయచోటి అర్బన్.జనవరి 04 ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావాలని టీడిపి నాయకులు గ్రామాలలోకి వెళ్లి ప్రజలతో మమేకమయ్యి దూసుకు పోవాలని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టీటీడి పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబుకు సూచించారు.. బుదవారం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా బెంగళూరు విమానశ్రయంలో కలిశారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన ఓట్లు ఉన్నాయిని ప్రజా స్పందన బాగుందని సూచించారు. వైసిపి ప్రభుత్వం యొక్క అరాచకాలు, అక్రమాలు అవినీతి ప్రజలకు తెలియజేసి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని చంద్రబాబు సూచించారు.

## 6న మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభ

**కడప ఎడ్యుకేషన్, జనవరి 4, ప్రభాతవార్త:**



ఏపీటీఎఫ్ జిల్లా కార్యనిర్వహణ సమితి సమావేశం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించారు. ఈ సమావేశంలో మార్పు బాలకృష్ణమ్మ సంస్మరణ సభ నిర్వహణపై చర్చించారు. సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిన మేరకు నిర్ణయం మేరకు ఈనెల 6వ తేదీ సాయంత్రం 4 గంటలకు కడపలోని ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఉద్యమ నేత మార్పు బాల కృష్ణమ్మ వర్ధంతి సందర్భంగా సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శేఖర్‌బాబు, కడప, అన్నమయ్య జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామసుబ్బయ్య, సీవీ ప్రసాద్, అలీఖాన్, చెంగలరెడ్డి సమావేశంలో మాట్లాడతారన్నారు. మార్పు చేసిన ఉద్యమాలు ఆయన ఆశయ సాధనలపై చర్చించనున్నట్లు ఏపీటీఎఫ్ సభ కమిటీ సభ్యులు ఈశ్వరచంద్ర, వీరప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, పద్మజ, రాజగోపాల్, సత్యనారాయణ, బీఎన్‌వీ ప్రసాద్ తెలిపారు. కార్యకర్తలు, ఉపాధ్యాయులు హాజరై దిగ్విజయం చేయాలని కోరారు.

## చంద్రబాబు పర్యటన అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

**జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి ధ్వజం**

**కమలాపురం, జనవరి 4, ప్రభాతవార్త:**



ఈ నియంత పాలన ఎన్నో రోజులు సాగదని సీఎం జగన్ ప్రజలు చెంప చెల్లుమనిపించే రోజులు దగ్గరలో ఉన్నాయని తెదేపా జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి తెలిపారు. బుధవారం కమలాపురం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం ఏమైనా నీ జాగీరా జగన్‌రెడ్డి, ఏపీలో ఏమైనా ఎమర్జెన్సీ విధించావా? కుప్పంపై ఏకంగా అప్రకటిత యుద్ధమే ప్రకటించారు వైసీపీ పోలీసులు. బ్రిటీష్ చట్టానికి బూజు దులిపి అర్ధరాత్రి జీవో ఇస్తావు. తెల్లారేసరికి ఉల్లంఘిస్తావు.. చట్టం మీ యడుగూరి సంధింటికి, ఎదురింటి చుట్టమా? చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించేందుకు నీ ఆంక్షలేంటి నీ కుతంత్రాలన్నీ కుప్పంలో ప్రయోగిస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రచార రథాన్ని స్వాధీనం చేసుకున్నావు, నాయకుల్ని నిర్బంధించావు, ఎన్ని అరాచకాలకు పాల్పడినా నీవు ప్రజావ్యతిరేకత పెరుగుతోంది తప్ప తగ్గదు. చంద్రబాబునాయుడుకు జనాధరణ పెరుగుతోందని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనను ఆపలేవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, మండల కన్వీనర్ రాఘవరెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, హాస్పిటల్ మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, ఐటీడీపీ నరసింహా, అబ్దుల్ నబీలు పాల్గొన్నారు.

## 8న ఏపీ బీఎస్ఎస్ఎస్ కార్యవర్గ సమావేశానికి హాజరు కావాలి

**కడప కార్పొరేషన్, జనవరి 4, ప్రభాతవార్త:**



కాకినాడలో శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి ఆలయంలో ఈనెల 8వ తేదీ ఆదివారం తలపెట్టిన ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జిల్లాలోని బ్రాహ్మణ సంఘీయులు పెద్దఎత్తున తరలిరావాలని ఆ సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఇంద్రగంటి ప్రభాకర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి గుండ్లపూడి సత్యనారాయణశర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం బ్రాహ్మణవీధిలోని ఆ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రధానంగా బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నుంచి బ్రాహ్మణులకు అందాల్సిన సంక్షేమ పథకాల తీరును కూడా నిశితంగా చర్చించడం జరుగుతుందన్నారు. అతిథులుగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జ్వాలాపురం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సాయి సురేష్‌తో పాటు మహిళా అధ్యక్షురాలు మిట్టల శైలజ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో సమాఖ్య కోశాధికారి గుండ్లపూడి సుధాకర్‌శర్మ, ఈసీ మెంబర్ మదురభారతం సుధీర్‌శర్మ, నగర కార్యదర్శి ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసే జీవో నంబర్ 01ను రద్దుచేయాలి

**రాయచోటి.జనవరి 04 ప్రభాతవార్త**



ర్యాలీలు, రోడ్‌షోలు, సభలు, సమావేశాలకు అనుమతి నిరాకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన అప్రజాస్వామిక జీవోను రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజవకర్గ ఇన్‌చార్జ్ అల్లాబకస్ సిఎల్‌పి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన ప్రశ్నించే గొంతులను ప్రజా ఉద్యమాలను అణగదొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1ను తీసుకొచ్చి ప్రజా స్వామ్యాన్ని కూని చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పైన కక్ష సాధింపు కోసం, ప్రజా ఉద్యమాలకు అణగదొక్కే ప్రయత్నం చేయడం, విమర్శను తట్టుకోలేని జగన్ ప్రభుత్వం ఈ జీవోను తయారు చేయడం, జగన్‌మోహన్‌రెడ్డి నియంత నియంతృత్వ, పరిపాలనకు నిదర్శనమ న్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం శాశ్వితం కాదని, రేపో మాపో ప్రతిపక్షం లోకి రాక తప్పదని అప్పుడు ఇదే జీవో వారికి కూడా వర్తిసు ందనే విషయం మర్చిపోతోందన్నారు. ఈ హక్కు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది కాదన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన ప్రభుత్వాలు రాజ్యాంగానికి తూ ట్లు పొడుస్తున్నారని అన్నారు. జీవో నంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని లేక పోతే అని ్న రాజకీయ పార్టీలను ప్రజా సంఘాలను కలుపుకొని ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## అవ్వతాతల ఆనందమే జగనన్న లక్ష్యం

**-ఎంపిపి నాగశ్రీలక్ష్మీ**

**సంబేపల్లి.జనవరి 04 ప్రభాతవార్త**



అవ్వతాతల ఆనందమే జగనన్న లక్ష్యమని సంబేపల్లి ఎంపిపి ఆవుల నాగశ్రీలక్ష్మీ తెలిపారు. పింఛన్ వారోత్సవాలలో భాగంగా బుదవారం ఎంపిడివో కార్యాలయంలో కొత్తగా మంజూరయిన 145 మంది పింఛన్‌దారులకు పింఛన్ 2750 పంపిణీ చేశారు. ఈ పంపిణీలో వైస్ ఎంపిపి పొత్తూరి రవీ ంద్రనాయుడు మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి సచివాలయ కన్వీనర్‌లతో కలసి పింఛన్‌ల కార్యక్రమం నిర్వహించారు. ఎంపిడివో నరసింహులు అద్ యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపిపి నాగశ్రీలక్ష్మీ, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్‌రెడ్డి మాటా ్లడుతూ వైఎస్సార్‌సిపి పేదలపక్ష పార్టీ అన్నారు. మన రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేదలపక్ష పాతి అని నిరూపించారన్నారు. మహానేత వైఎస్సార్ పద్దతిలో అర్హులయిన వారందరి పేర్లను మంజూరు చేశామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన సంవత్సరానికి 250 పెంచుతూ పోతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో 39లక్షల పెన్షన్‌లు మాత్రమే అందించారన్నారు. ఇప్పుడు జగన్ 68లక్షల మందికి పెన్షన్‌లు ఇస్తున్నారని నెలకు రూ.1850 కోట్లు రూపాయలు పెన్షన్ రూపంలో ఇస్తున్నారన్నారు. రాబోయే రోజులలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి, ఎంపి మిదున్‌రెడ్డిల సహకారంతో రాయచోటి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఇండస్ట్రియల్ ఐటి హబ్‌గా మార్చాలని కృషి పట్టుదలతో ముందుకు వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్ అంచెల రామచంద్ర, ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, మండల వ్యవసాయసలహా మండలి చైర్మన్ వాసుదేవరెడ్డి, వైసిపి నాయకులు బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.